Crime News

# ది క్రైమ్ న్యూస్

తెలుగు దినపత్రిక



ప్రచురణ: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ సంపుటి : 19 సంచిక : 98 , 04 బుధవారం,మార్చి 2026 పేజీలు :12 వెల: రూ. 3/-

హైదరాబాద్, నిజామాబాద్, వరంగల్, కరీంనగర్, రంగారెడ్డి, ఆదిలాబాద్, మెదక్, నల్గొండ, మహబూబ్ నగర్, ఖమ్మం, విజయవాడ, గుంటూరు, అమరావతి, క్రిష్ణ, గోదావరి, కర్నూలు, చిత్తూరు, కడప, ప్రకాశం, శ్రీకాకుళం






02

### ప్రజా పాలన- ప్రగతి ప్రణాళికలో

## ప్రజాప్రతినిధుల భాగస్వామ్యం

- వార్డు సభ్యులు మొదలు మేయర్ల వరకు అందరూ పాల్గొనాల్సిందే
- జిల్లా కేంద్రాల్లో వారికి మెటీరియల్‌లో ఒకరోజు శిక్షణ
- సోలార్ విద్యుత్ వినియోగాన్ని ప్రోత్సహించాలి
- సోలార్ విద్యుత్ వినియోగంపై రైతులకు అవగాహన
- ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి
- ప్రతి పథకానికి ఫేస్ రికగ్నేషన్ ద్వారా అమలు
- సాంకేతికతో అనర్హులను గుర్తించాలి మెడికల్ కళాశాలల సేవలు
- ప్రజలకు అందేలా చూడాలి 99 రోజుల ప్రణాళికపై పలు సూచనలు
- కలెక్టర్ల సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి దిశానిర్దేశం



### వేసవి డిమాండ్‌కు అనుగుణంగా

## విద్యుత్ ప్రణాళిక

### ఒక్కరోజే 18,139 మెగావాట్ల డిమాండ్

### డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడి

**హైదరాబాద్,మార్చి3 మన నేషనలిస్ట్ వాయిస్**

మంగళవారం ఒక్కరోజే 18,139 మెగావాట్ల డిమాండ్‌ను తెలంగాణ ప్రభుత్వం నెరవేర్చిందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. రాష్ట్ర చరిత్రలోనే అత్యధిక విద్యుత్ డిమాండ్‌ను నమోదు చేసుకుందన్నారు. మంగళవారం హైదరాబాద్‌లో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. వేసవి కాలం నేపథ్యంలో విద్యుత్ వినియోగం గరిష్ఠంగా ఉంటుందని.. అందుకు తగిన అవసరాల కోసం ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. తెలంగాణలో రికార్డు స్థాయిలో విద్యుత్ డిమాండ్ ఉంటుందన్నారు.

వివరాలు 2లో

## స్థిరంగా బంగారం ధరలు

**న్యూఢిల్లీ,మార్చి3 మన నేషనలిస్ట్ వాయిస్**



అంతర్జాతీయంగా భౌగోళిక రాజకీయ కారణాల నేపథ్యంలో బంగారం, వెండికి డిమాండ్ కొనసాగుతోంది. ఇటీవలి కాలంలో కాస్త స్థిరంగా కొనసాగిన బంగారం, వెండి ధరలు ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ దాడుల కారణంగా ఒక్కసారిగా పెరిగాయి. యుద్ధం కారణంగా మరింత భారీగా పెరిగే అవకాశముందని అంచనాలు వెలువడుతున్నాయి. మార్చి 3న మంగళవారం ఉదయం 6:30 గంటల సమయంలో 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర రూ.1,70,500 దగ్గర ఉంది. ఇక, 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,56,290 దగ్గర ఉంది. ఇక, దేశ రాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి రేటు రూ.1,70,650కి చేరుకోగా, 22 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ ధర రూ.1,56,440కి చేరుకుంది. మరోవైపు వెండి ధర కూడా స్థిరంగా కొనసాగుతోంది. మూడు లక్షల రూపాయల మార్క్‌ను దాటేసింది.

## క్షేమంగా ఇండియా చేరుకున్న పివి సింధు

### బెంగళూరు ఎయిర్‌పోర్టులో దిగిన షట్లర్

**బెంగళూరు,మార్చి3 మన నేషనలిస్ట్ వాయిస్**



పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో దుబాయ్‌లో చిక్కుకుపోయిన భారత స్టార్ షట్లర్ పీవీ సింధు ఎట్టకేలకు భారత్ చేరుకున్నారు. మంగళవారం ఆమె బెంగళూరు ఎయిర్‌పోర్టులో దిగారు.

వివరాలు 2లో



02

## ప్రభుత్వ ఆలోచనలు, ప్రజల ఆకాంక్షల మేరకు పనిచేయండి

### - కలెక్టర్లకు మంత్రి పొంగులేటి హితవు



# ఇరాన్‌పై దాడి పట్ల మౌనమెందుకు

- మోడీ తీరుతో దిగజారుతున్న భారత్ ప్రతిష్ట
- మోడీ తీరుపై మండిపడ్డ రాహుల్ గాంధీ

**న్యూఢిల్లీ,మార్చి 3 మన నేషనలిస్ట్ వాయిస్**

అమెరికా-ఇజ్రాయిల్-ఇరాన్‌ల వివాదంపై ప్రధాని మోడీ మౌనం ప్రపంచంలో భారత్ ఖ్యాతిని దిగజారుస్తోందని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ మంగళవారం పేర్కొన్నారు. ప్రపంచక్రమాన్ని నిర్వచించడానికి ఒక మార్గంగా దేశాధినేత హత్యకు మద్దతు ఇస్తున్నారా లేదా అనే దానిపై ప్రధాని మోడీ మాట్లాడాలని, సమాధానం చెప్పాలని అన్నారు.

వివరాలు 2లో

## తెలంగాణలో అప్పు చేయకుండా పూటగడవని స్థితి

### ఖజానా ఖాళీ పేరుతో హామీలకు ఎగనామం

### ఆర్థిక పరిస్థితిపై శ్వేతపత్రం విడుదల చేయాలి

### సిఎం రేవంత్‌కు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి బహిరంగ లేఖ



**హైదరాబాద్,మార్చి 3 మన నేషనలిస్ట్ వాయిస్**

అప్పు చేయకుండా పూటగడవని స్థితిలో తెలంగాణ ప్రభుత్వం ఉందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఇప్పుడు రాష్ట్ర ఖజానాలో డబ్బు లేదంటూ హామీల అమలుకు తప్పించుకుంటున్నారని విమర్శించారు. తెలంగాణ ఆర్థిక పరిస్థితికి సంబంధించి శ్వేతపత్రాన్ని విడుదల చేయాలని కేంద్రమంత్రి లేఖలో తెలిపారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి బహిరంగ లేఖ రాశారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలతో పాటు 420 హామీలను ప్రజలు నమ్మి అధికారం కట్టబెట్టారని తెలిపారు.

వివరాలు 2లో

### ఇజ్రాయిల్ దాడులకు ప్రతిగా

# ఇరాన్ ప్రతిదాడులు



**టెహ్రాన్,మార్చి 3 మన నేషనలిస్ట్ వాయిస్**

ఇజ్రాయెల్, అమెరికా దాడులు.. ఇరాన్ ప్రతిదాడులతో పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్నాయి. వరుస బాంబు దాడులతో దద్దరిల్లుతున్నాయి. పశ్చిమాసియాలో నాలుగో రోజు కూడా దాడులు, ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్నాయి. అమెరికా మద్దతుతో ఇరాన్‌పై ఇజ్రాయెల్ మిసైళ్లతో విరుచుకుపడుతోంది. ఇరాన్ రాజధాని నగరం టెహ్రాన్‌పై ఇజ్రాయెల్ దాడులను ఉధృతం చేసింది.

వివరాలు 2లో

- పరస్పర దాడులతో దద్దరిల్లుతున్న పశ్చిమాసియా
- టెహ్రాన్ లక్ష్యంగా ఇజ్రాయిల్ బాంబుల దాడి
- కొత్త రక్షణ మంత్రి సైయద్ మాజిద్ అల్-రేజా హతమైనట్లు ప్రకటన
- ఇజ్రాయెల్‌తో పాటు మధ్యప్రాచ్యంలోని అమెరికా సైనిక స్థావరాలపై ఇరాన్ దాడి

# ఇజ్రాయిల్ దాడులకు ప్రతిగా ఇరాన్ ప్రతిదాడులు

మొదటిపేజీ తరువాయి

సోమవారం రాత్రి పక్కా ఇంటిలిజెన్స్ సమాచారంతో టెహ్రాన్ నడిబొడ్డున ఉన్న పలు కీలక ప్రాంగణాలపై దాడులు జరిపామని, అధ్యక్ష కార్యాలయం, సుప్రీం నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ భవనంపై బాంబులు జారవిడిచామని ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్ తెలిపింది. ఇదే ఏరిపాయాలోని ఇరాన్ మిలటరీ అధికారులకు శిక్షణ ఇచ్చే సంస్థపైన, ఇతర మౌలిక సదుపాయాలపైన కూడా దాడి చేసినట్టు చెప్పింది. కాగా, తమ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీతో పాటు పలువురు సైనిక ఉన్నతాధికారులను కోల్పోవడంతో ఇరాన్ సైతం ప్రతీకార దాడులు కొనసాగిస్తోంది. ఇజ్రాయెల్‌తో పాటు మధ్యప్రాచ్యంలోని అమెరికా సైనిక స్థావరాలపై క్షిపణులు, డ్రోన్‌లతో దాడులు చేస్తోంది. రియాద్‌లోని అమెరికా రాయబార కార్యాలయాన్ని ఇరాన్ డ్రోన్ ఒకటి మంగళవారంనాడు ఢీకొంది. దీంతో మంటలు చెలరేగాయి. అయితే స్వల్పనష్టమే జరిగినట్టు సౌదీ అరేబియా తెలిపింది. కువైట్‌లోని అమెరికా ఎంబసీని కూడా ఇరాన్ డ్రోన్ ఢీకొనడంతో తాత్కాలికంగా ఎంబసీని మూసివేశారు. కాగా, ఇరాన్ దాడులపై ట్రంప్ మంగళవారంనాడు మరోసారి హెచ్చరికలు చేశాయి. సుదీర్ఘమైన దాడులకు తాము సిద్ధమని, తొలుత నాలుగు, ఐదు వారలు అనుకున్నప్పటికీ అంతకంటే ఎక్కువ రోజులు కొనసాగించే సత్తా కూడా తమకుందని చెప్పారు.తాజా దాడుల్లో ఇరాన్ కొత్త రక్షణ మంత్రి సైయద్ మాజిద్ అల్-రేజా మృతి చెందినట్టు 'ది స్పెక్టేటర్ ఇండెక్స్' వెల్లడించింది. రెండు రోజుల క్రితమే ఇరాన్ రక్షణ మంత్రి అమీర్ సనీర్జాదే ఇజ్రాయెల్ దాడుల్లో మృతి చెందాడు. దీంతో వెంటనే కొత్త రక్షణ మంత్రిగా అల్-రేజా బాధ్యతలు చెపట్టారు. అల్ రేజా ఇంతకుముందు డిప్యూటీ రక్షణ మంత్రిగా ఉండేవారు. తాజాగా అల్‌రేజా కూడా తమ దాడుల్లో మరణించినట్టు ఇజ్రాయెల్ ప్రకటించింది. అయితే ఇరాన్ మాత్రం అధికారికంగా ఈ వార్తను ధ్రువీకరించలేదు.

ఇరాన్‌లోని సైనిక స్థావరాలు, చమురు క్షేత్రాలు, అణుశుద్ధి కేంద్రాలను లక్ష్యంగా చేసుకుని ఇజ్రాయెల్ దాడులు కొనసాగిస్తోంది. ఈ దాడుల్లో ఇరాన్‌లోని నటాంజ్ అణు శుద్ధి కేంద్రంపై దాడి జరిగినట్టు ఇరాన్ ఇప్పటికే ప్రకటించింది. తాజాగా ఈ దాడిని ఇంటర్నేషనల్ అటామిక్ ఎనర్జీ ఏజెన్సీ (ఎంఇం) ధ్రువీకరించింది. దాడుల తర్వాత సేకరించిన హై రిజల్యూషన్ ఉపగ్రహ చిత్రాలను విశ్లేషించామని, నటాంజ్ న్యూక్లియర్ సైట్ వద్ద స్ట్రక్చరల్ డ్యామేజ్ జరిగిందని తెలిపింది. ఫెసిలిటీ ప్రవేశద్వారం వద్ద ఉన్న భవంతులకు నష్టం జరిగినట్టు కనిపిస్తోందని పేర్కొంది. అయితే రేడియేషన్ లీక్ అయిన సంకేతాలు ఏమీ లేవని వెల్లడించింది. ఇజ్రాయెల్ గత ఏడాది ఇరాన్‌పై 12 రోజుల పాటు దాడి జరిపింది. ఆ దాడిలో నటాంజ్ అణుశుద్ధి కేంద్రానికి భారీ నష్టం వాటిల్లింది. ఆ సమయంలో అమెరికా సైతం నటాంజ్, మరో రెండు అణు కేంద్రాలను లక్ష్యంగా చేసుకుని దాడులు జరిపింది. తాజాగా మరోసారి నటాంజ్ న్యూక్లియర్ సైట్‌పై అమెరికా-ఇజ్రాయెల్ దాడి చేసినట్టు ఐఏఈఏలో ఇరాన్ రాయబారి ఆదివారంనాడు వెల్లడించారు. అయితే దీనిని ఐక్యరాజ్యసమితి అణు నిఘా సంస్థ డైరెక్టర్ జనరల్ రాఫెల్ గ్రాస్సీ తోసిపుచ్చారు. దాడి జరిగిందనడానికి ఎలాంటి సాక్ష్యం లేదన్నారు. వాస్తవ సమాచారం కోస ఇరాన్ న్యూక్లియర్ రెగ్యులేరటీ అథారిటీని సంప్రదిస్తున్నట్టు చెప్పారు. కాగా, ఇజ్రాయెల్ దాడులు మొదలు పెట్టినప్పటి నుంచి ఇంతవరకూ 787 మంది పౌరులు మరణించినట్టు ఇరాన్ అధికారులు తెలిపారు. వీరిలో ఇరాన్ సుప్రీం నేత అయతుల్లా అలీ ఖమేనీ, ఆయన కుటుంబానికి చెందిన మరో నలుగురు, పలువురు సైనిక ఉన్నతాధికారులు ఉన్నారు. ఇజ్రాయెల్ దాడిని దురాక్రణ చర్యగా అభివర్ణించిన ఇరాన్.. వెనక్కి తగ్గేదిలేదని, ప్రతీకారం తీర్చుకుంటామని ప్రకటించింది.

మొదటిపేజీ తరువాయి

# ప్రజా పాలన- ప్రగతి ప్రణాళికలో ప్రజాప్రతినిధుల భాగస్వామ్యం

99 రోజుల ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో వార్డు సభ్యులు, సర్పంచులు, మున్సిపల్ వార్డు సభ్యులు, ఛైర్మన్లు, కార్పొరేటర్లు, మేయర్లను భాగస్వాములను చేయాలని సిఎం రేవంత్ రెడ్డి కలెక్టర్లకు సూచించారు. వార్డు సభ్యులు, సర్పంచులు, ఛైర్మన్లు, కార్పొరేటర్లు, మేయర్లు అందరికీ జిల్లా కేంద్రాల్లో ఒక రోజు శిక్షణకార్యక్రమం ఏర్పాటు చేయాలన్నారు. వారి విధులు, బాధ్యతలకు సంబంధించి అవగాహన కల్పించడంతో పాటు ప్రింటెడ్ మెటీరియల్ వారికి అందించాలన్నారు. సచివాలయంలో నిర్వహించిన కలెక్టర్ల సదస్సుకు హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 99 రోజుల ' ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక' కార్యక్రమానికి సంబంధించిన ప్రధాన అంశాలపై దిశానిర్దేశం చేశారు. ఈ సదస్సులో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, వాకిటి శ్రీహరి, జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, సీతక్క, ప్రభుత్వ సలహాదారులు సుదర్శన్ రెడ్డి, వేంనరేందర్ రెడ్డి, చిన్నా రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ శివధర్ రెడ్డి, ఉన్నతాధికారులు, వివిధ జిల్లాల కలెక్టర్లు. పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ ..సోలార్ విద్యుత్ వినియోగాన్ని ప్రోత్సహించాలి. వ్యవసాయ పంప్ సెట్లకు విద్యుత్ బదులు సోలార్ పంప్ సెట్ వినియోగంపై రైతులకు అవగాహన కల్పించాలి.. సోలార్ మోటార్లతో కలిగే ప్రయోజనాలను రైతులకు వివరించాలి. ఇళ్లపైన సోలార్ ప్లాంట్లు అమర్చుకోవడం.. సోలార్ విద్యుత్ వాడుకోవటం తో పాటు గ్రిడ్ కు కనెక్ట్ చేయడం ద్వారా వచ్చే ఆదాయంపై అన్ని గ్రామాల్లో విద్యుత్ శాఖ అవగాహన కల్పించాలన్నారు. గ్రామ, వార్డు సభల్లోనూతనంగా ఇచ్చిన రేషన్ కార్డులు, సన్న బియ్యం, ఇందిరమ్మ ఇళ్లు, 200లోపు యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రుణమాఫీ, ఉచిత బస్సుప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్లబ్ధిదారులవివరాలు తెలియజేయాలి. వాటితో గ్రామ, మండల, నియోజకవర్గం, జిల్లా స్థాయి కలిగిన లబ్ధిని ప్రజలకు వెల్లడించాలని సిఎం కలెక్టర్లకు దిశా నిర్దేశం చేశారు. రాష్ట్రంలో ఉన్న 35 ప్రభుత్వమెడికల్ కళాశాలల సేవలు ప్రజలకు అందేలా చూడాలి. పీహెచ్‌సీలు, సీహెచ్‌సీలు, ఇతర స్థానిక వైద్య సంస్థలుప్రభుత్వమెడికల్కళాశాలలకేరిఫర్ చేయాలి.. మెడికల్ కళాశాలల్లో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన పరికరాలు, వైద్య విద్యార్థులు, వైద్యులు, ప్రొఫెసర్లు ఉన్నారు.. వారి సేవలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతి ప్రభుత్వపథకం లబ్దిదారుల ముఖ గుర్తింపు చేపట్టాలి.. అర్హులకు కచ్చితంగా లబ్ది జరగాలి. అదే సమయంలోఅనర్హులు లబ్ది పొందకూడదు. ఆసరా పింఛన్లలో ముఖ గుర్తింపు చేపట్టడంతో 3 లక్షల మంది అనర్హుల పేర్లు తొలగించగలిగాం అని అన్నారు. సాంకేతికతను సరిగా వినియోగించుకోకపోవడంతోనే ఇంత పెద్ద సంఖ్యలో అనుచిత లబ్ది పొందారు. రవాణా శాఖ డాటా ఆన్‌లైన్ పూర్తి చేయాలి. పాఠశాలలుబస్సులు, ఇతరవాహనాలకు ఫిట్‌నెస్ పరీక్షలుసక్రమంగానిర్వహించాలి. ఆర్టీసీ బస్సుడ్రైవర్లతో పాటు లారీలు, ఇతరసరకురవాణావాహనాలడ్రైవర్లకు కంటి పరీక్షలునిర్వహించాలి. ఎక్కువ సంఖ్యలో డ్రైవర్లు కలుసుకునే చోట్లనే ఈ శిబిరాలు ఏర్పాటు చేసి వారికి పరీక్షలునిర్వహించాలి.. రహదారులపై భారీ స్థాయిలో గుంతలు, ప్రమాదంజరిగేస్థలాలవివరాలు తెలుసుకునేందుకు వాట్సాప్ నంబర్ ను రవాణా శాఖ ఇవ్వాలి. ఆ నంబర్‌కు వచ్చే సమాచారం ఆధారంగా అక్కడ మరమ్మతులు చేపట్టడం, ఇతరజాగ్రత్తలుతీసుకోవడం చేయాలని సిఎంసూచించారు. ఓఆర్ఆర్, ఓఆర్ఆర్ సర్వీసు రోడ్ల వెంట భారీగా చెత్త, ఇతర నిర్మాణ వ్యర్ధాలు డంప్ చేస్తున్నారు. వ్యర్ధాలను తీసుకువచ్చే వాహనాలను పట్టుకొనిజరిమానాలు విధించాలి. కేసులు పెట్టాలి. ఓ ఆర్ ఆర్ ఏజెన్సీని బాధ్యులను చేయాలన్నారు. మధ్యాహ్నభోజన ఏజెన్సీలకు ప్రతి నెలా బిల్లులు ఎలాంటి ఇబ్బంది లేకుండా చెల్లించాలి. పిల్లలకు పోషకాహారం అందాలి. అందుకు సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోవాలి. మూడు కార్పొరేషన్ల తో పాటు నగరాలు, పట్టణాల్లోనివర్కింగ్ ఉమెన్స్ హాస్టళ్లు, బాయ్స్, గరల్స్హాస్టళ్లవివరాలునమోదు చేసుకోవాలి. ఆయా హాస్టళ్ల ఏర్పాటుకు అనుమతులు, వాటిపై పర్యవేక్షణ ఉండాలి. వాటి యాజమాన్యాల కు జవాబుదారీతనం ఉండాలి... పాఠశాలలు, కళాశాలల్లో గంజాయి, డ్రగ్స్, ఈ-సిగరెట్ల వినియోగం జరిగితే అందుకు ఆయా విద్యా సంస్థల యాజమాన్యాలు బాధ్యతవహించాలి.. ప్రతి ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాల, కళాశాలల్లోస్జబెక్ట్‌టీచర్స్, పీఈటీ ఎలా ఉంటారో అలానే సైకాలజిస్ట్ ఉండేలా చూడాలని అన్నారు. వ్యవసాయ శాఖ భూసార పరీక్షలుచేపట్టిసకాలంలోరైతులకు వాటి సమాచారంఅందజేయాలి.. ఏ భూమిలో ఏ పంట బాగా పండుతుంది అనే విషయంరైతులకుతెలియజేయాలి..

మొదటిపేజీ తరువాయి

# ప్రభుత్వ ఆలోచనలు, ప్రజల ఆకాంక్షల మేరకు పనిచేయండి

ప్రభుత్వ ఆలోచనలు, ప్రజల ఆకాంక్షల మేరకు జిల్లా కలెక్టర్లు అంకితభావంతో పనిచేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పిలుపునిచ్చారు. ఇటీవల కొత్తగా బాధ్యతలు చేపట్టిన పలు జిల్లాల కలెక్టర్లు మంగళవారం సచివాలయంలో మంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లాల పాలన, సంక్షేమ పథకాల అమలుపై మంత్రి వారికి కీలక మార్గదర్శకాలను జారీ చేశారు. మంత్రిని కలిసిన వారిలో జోగులాంబ గద్వాల, కరీంనగర్, రాజన్న సిరిసిల్ల, వికారాబాద్, మెదక్, భద్రాద్రి కొత్తగూడెం, హనుమకొండ జిల్లాల కలెక్టర్లు ఉన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రజలకు ప్రయోజనం చేకూరేలా మానవీయ కోణంలో నిర్ణయాలు తీసుకోవాలి. ఐఏఎస్ అధికారుల కెరీర్‌లో జిల్లా కలెక్టర్లుగా పనిచేయడమే అత్యంత కీలకమైన అవకాశం. ఈ సమయంలో ప్రజలతో నేరుగా మమేకమైతే క్షేత్రస్థాయి సమస్యలపై పూర్తి అవగాహన వస్తుంది. ఈ అనుభవమే మీ భవిష్యత్తుకు పునాదిగా నిలుస్తుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం గత రెండేళ్లలో పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిందని మంత్రి గుర్తు చేశారు. ఈ పథకాలను అర్హులైన ప్రతి పేదవాడికి చేర్చవలసిన బృహత్తర బాధ్యత కలెక్టర్లదేనని ఆయన స్పష్టం చేశారు. సంక్షేమం , అభివృద్ధిని బ్యాలెన్స్ చేస్తూ జిల్లాను ముందుకు తీసుకెళ్లాలని సూచించారు.ప్రజాపాలనలో 'ప్రజలే కేంద్రంగా' పాలన సాగాలని మంత్రి కలెక్టర్లకు దిశానిర్దేశర చేశారు. ప్రభుత్వ ప్రాధాన్యతలను అర్థం చేసుకుంటూనే, స్థానిక ప్రజల అవసరాలకు అనుగుణంగా పని చేయాలి.

# తెలంగాణలో అప్పు చేయకుండా పూటగడవని స్థితి

మొదటిపేజీ తరువాయి

దీన్ని బట్టి చూస్తే.. 'రాష్ట్ర ఖజానా నిల్.. పార్టీ నాయకుల జేబులు ఫుల్'గా ఉన్నాయని వ్యంగ్యంగా వ్యాఖ్యలు చేశారు. కేంద్ర ప్రభుత్వం 2014 నుంచి తెలంగాణ అభివృద్ధికి దాదాపు రూ.12 లక్షల కోట్లు మేర నిధులు కేటాయించిందని కేంద్రమంత్రి వివరించారు. ఇందులో పన్నుల వాటా రూ.2.5 లక్షల కోట్లు, రహదారులు రూ.1.85 లక్షల కోట్లు, రైల్వే బ్జడెట్ కేటాయింపులు రూ.36000 కోట్లకు పైగా, రైల్వే పనులకు మరో రూ. 50,000 కోట్లు, ఉపాధి హామీ రూ.40,000 కోట్లు, విద్యుత్ ప్రాజెక్టులు రూ.12,000 కోట్లు, పీఎం కిసాన్ నిధులు రూ.14,000 కోట్లు, ఉచిత రేషన్ రూ.50,000 కోట్లు, ఎరువుల సబ్సిడీ కోసం రూ.80,000 కోట్లు, విద్య.. క్రీడలకు రూ.21,000 కోట్లు, ఆరోగ్య సంరక్షణకు రూ.9,000 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. కేందప్రభుత్వం గత 12 సంవత్సరాల కాలంలో రైతుల నుంచి వరి సేకరణకు రూ.2.6 లక్షల కోట్లు, పత్తి సేకరణకు రూ.60,000 కోట్ల కనీస మద్దుత ధర చెల్లించినట్లు తెలిపారు. కేంద్ర ఆర్థిక సంస్థల ద్వారా రూ.10 లక్షల కోట్ల ఋణాలు అందించారని చెప్పారు. 'స్పెషల్ అసిస్టెన్స్ టు స్టేట్స్ ఫర్ క్యాపిటల్ ఇన్వెస్ట్‌మెంట్(÷ూం÷ూఅఎ) పథకం కింద వడ్డీ రహిత ఋణాలుగా రూ.10,000 కోట్లు పైగా ఇచ్చి మూలధన ప్రాజెక్టులకు సహకరించారని కేంద్రమంత్రి వివరించారు. ఈ నిధులతో మురుగునీటి నాళాలు, రోడ్లు, రైల్వేలు, బ్రిడ్జిలు, ఆసుపత్రులు, మెడికల్- నర్సింగ్ కాలేజీలు, పాఠశాలలు, హాస్టళ్లు, పర్యాటక ప్రాంతాలలో మౌలిక సదుపాయాల అభివృద్ధి, ఓఆర్ఆర్ - ఆర్ఆర్ఆర్ మధ్య రేడియల్ రోడ్ల నిర్మాణం, గోదావరి - మూసీ నది అనుసంధానం, మూసీ నది సుందరీకరణ, స్మార్ట్ సిటీ మిషన్‌లో రాష్ట్ర వాటా నిధులు, వరదల వలన పాడైపోయిన నిర్మాణాల పునరుద్ధరణ, ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజనలో రాష్ట్ర వాటా నిధులు వంటి అనేక ప్రాజెక్టులకు సాస్కి నిధులను ఖర్చు చేశారు. ముఖ్యంగా ఎంఎంటీఎస్ ఫేజ్ - ఎఎ కోసం రూ.200 కోట్లు, మనోహరాబాద్-కొత్తపల్లి రైల్వేలైన్ కోసం రూ.114 కోట్లు, స్మార్ట్ సిటీస్ పథకం కోసం రూ.315 కోట్లు, పీఎం గ్రామ సడక్ యోజన కోసం రూ. 674 కోట్లు, ఓఆర్ఆర్ - ఆర్ఆర్ఆర్ మధ్య రేడియల్ రోడ్ల నిర్మాణం కోసం రూ.200 కోట్లు, సిద్ధిపేట బైపాస్ రోడ్డు కోసం రూ. 110 కోట్లు, యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాలల కోసం రూ. 388 కోట్లు, పలు హాస్టళ్ల నిర్మాణం కోసం రూ.300 కోట్లు వంటి ప్రాజెక్టులు ఉన్నాయని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం.. జీతాలు, సంక్షేమ పథకాలు, రైతు భరోసా వంటి వాటికి కూడా ఋణాలపై ఆధారపడుతోందని కేంద్రమంత్రి తెలిపారు.

# ఇంద్ర పాలనగరంలో అంబరానంటిన హోలీ సంబరాలు

యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలంలోని ఇంద్ర పాలనగరం గ్రామంలో హోలీ సంబరాలు ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ గర్దాస్ విక్రమ్, బిజెపి రాష్ట్ర నాయకులు చిన్నపాక శ్రీనివాస్, సింగనబోయిన గణేష్ తదితరులు గ్రామ ప్రజలు, యువతతో కలిసి ఉత్సాహంగా రంగుల వర్షంలో తడుస్తూ ఆనందోత్సాహాలతో హోలీ పండుగను ఘనంగా జరుపుకున్నారు. గ్రామ ప్రజలంతా కలిసి కలర్లు చల్లుకుంటూ ఒకరికి ఒకరు హోలీ శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఐక్యతను చాటుకున్నారు. కార్యక్రమంలో సింగణబోయిన జంగయ్య,మందడి విధ్యాసాగర్ రెడ్డి,మందడి శ్రీధర్ రెడ్డి,కాటపల్లి సిద్దమ్మ యాదయ్య,రేపాక సత్తయ్య, రాస వెంకటేష్, రవ్వ నర్సింహా, రాజన్నగారి రమేష్,మంటి లింగస్వామి, మంటి రమేష్,గోళ్లేపల్లి యాదయ్య,చిన్నపాక సురేష్, బొల్ల నర్సింహా, బొల్ల మచ్చి, కంబాలపల్లి శ్రీశైలం, నక్క వెంకటేష్, కొమ్మగోని సంజీవ,జిట్టబోయిన వెంకటేష్, బోనగిరి మధు, వెలిమినేటి నరేష్, బోనగిరి సంజీవ,గర్ధాస్ శ్రీకాంత్, గడ్డం సాయి, గర్ధాస్ వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.



మొదటిపేజీ తరువాయి

# రాజ్యసభకు బిజెపి అధ్యక్షుడు బీహార్ నుంచి ఎంపిక చేసిన బిజెపి

ఈనెల16న జరుగనున్న రాజ్యసభ ఎన్నికలకు భారతీయ జనాతా పార్టీ 9 మంది అభ్యర్థుల పేర్లను మంగళవారం నాడు ప్రకటించింది. బిహార్ నుంచి బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ పోటీ చేయనున్నారు. బిహార్ నుంచి నితిన్ నబీన్, శివేష్ కుమార్,-అస్సాం నుంచి తారేష్ గోవాలా, జోగెన్ మోహన్,-ఛత్తీస్‌గఢ్ నుంచి లక్ష్మీవర్మ,-హర్యానా నుంచి సంజయ్ భాటియా,ఒడిశా నుంచి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మన్‌మోహన్ సామల్, సుజీత్ కుమార్,-పశ్చిమబెంగాల్ నుంచి రాహుల్ సిన్హాలను ఎంపిక చేసింది. సంజయ్ భాటియా 2019 నుంచి 2024 వరకూ కర్నాల్ లోక్‌సభ ఎంపీగా ఉన్నారు. 2019 లోక్‌సభ ఎన్నికల్లో ఆనయ కర్నాల్ నుంచి రికార్డు స్థాయిలో 6,56,142 ఓట్ల అధిక్యంతో గెలిచారు. జోగెన్ మోహన్ ప్రస్తుతం హిమంత బిశ్వా శర్మ ప్రభుత్వంలో రవాణా, హిల్ ఏరియాస్ డవలప్‌మెంట్, కో-ఆపరేషన్ తదితర శాఖలు నిర్వహిస్తున్నారు. తారేష్ గోవాలా అసోంలోని డిబ్రూగఢ్ జిల్లా దులియాజన్ నియోజకవర్గం ఎమ్మెల్యేగా ఉన్నారు. శివేష్ కుమార్ ఇంతకుముందు బిహార్‌లోని అజియోన్ నియోజకవర్గం ఎమ్మెల్యేగా పనిచేశారు. రాహుల్ సిన్హా బీజేపీ పశ్చిమబెంగాల్ విభాగం మాజీ అధ్యక్షుడుగా ఉన్నారు. లక్ష్మీ వర్మ ఛత్తీస్‌గఢ్ బీజేపీలో సీనియర్ మహిళా నేతగా ఉన్నారు. పార్టీ రాష్ట్ర విభాగం ఉపాధ్యక్షురాలిగా సేవలందిస్తున్నారు. సుజీత్ కుమార్ గతంలో బిజూ జనతా దళ్ (బీజేడీ) సభ్యుడిగా ఉండేవారు. అయితే 2024లో ఆ పార్టీకి, రాజ్యసభ సీటుకు ఆయన రాజీనామా చేసి బీజేపీలో చేరారు. ఉప ఎన్నికల్లో అదే స్థానానికి ఆయన పోటీ చేసి తిరిగి ఎన్నికయ్యారు.

మొదటిపేజీ తరువాయి

# ఇరాన్‌పై దాడి పట్ల మౌనమెందుకు

ఇరాన్‌పై ఏకపక్ష దాడులతో పాటు, ఇతర మధ్యప్రాచ్య దేశాలపపై ఇరాన్ దాడులను ఖండించాలని ఆయన అన్నారు. అమెరికా, ఇజ్రాయిల్ దాడుల్లో ఇరాన్ అధ్యక్షుడు ఖమేనీని హత్య చేసిన సంగతి తెలిసిందే. అమెరికా-ఇజ్రాయిల్-ఇరాన్‌ల మధ్య పెరుగుతున్న వైరుధ్యాలు సున్నితమైన ప్రాంతాన్ని తీవ్ర సంఘర్షణ వైపు నెడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. సుమారు కోటిమంది భారతీయులతో సహా కోట్లాది మంది ప్రజలు అనిశ్చితిని ఎదుర్కొంటున్నారని అన్నారు. భద్రతాపరమైన ఆందోళనలు వాస్తవమే అయినప్పటికీ, సార్వభౌమత్వాన్ని ఉల్లంఘించే దాడులు సంక్షోభాన్ని మరింత తీవ్రతరం చేస్తాయి. ఇరాన్‌పై ఏకపక్ష దాడులు, అలాగే ఇతర మధ్యప్రాచ్య దేశాలపై ఇరాన్ దాడులను ఖండించాలి. ఘర్షణలు మరింత ఘర్షణలకు దారితీస్తాయి. చర్చలు మరియు సంయమనం శాంతికి ఏకైక మార్గం అని అన్నారు. భారతదేశం నైతికంగా స్పష్టంగా ఉండాలి. అంతర్జాతీయ చట్టం మరియు మానవుల ప్రాణాలను కాపాడుకోవడంలో మనం స్పష్టంగా మాట్లాడే ధైర్యం కలిగి ఉండాలి. మన విదేశాంగ విధానం సార్వభౌమాధికారం మరియు వివాదాల శాంతియుత పరిష్కారాన్ని సూచిస్తుంది. అది స్థిరంగా ఉండాలని అన్నారు. మధ్యప్రాచ్యం సంఘర్షణపై ప్రధాని మోడీ మాట్లాడాలని పునరుద్ఘాటించారు. ప్రపంచ క్రమాన్ని నిర్వచించే మార్గంగా ఒక దేశాధినేత హత్యను సమర్థిస్తారా అని ప్రధాని మోడీని నిలదీశారు.

మొదటిపేజీ తరువాయి

# క్షేమంగా ఇండియా చేరుకున్న పివి సింధు

ఈ విషయాన్ని సింధు 'ఎక్స్'లో వెల్లడించారు. సురక్షితంగా బెంగళూరుకు చేరుకున్నా. గడిచిన కొన్ని రోజులు అత్యంత అనిశ్చిత పరిస్థితులు ఎదుర్కొన్నా. ఎట్టకేలకు ఇంటికి చేరుకోగలిగా. ఈ క్లిష్ట సమయంలో మమ్మల్ని సురక్షితంగా చూసుకోవడం కోసం దుబాయ్ అధికారులు, ఎయిర్‌పోర్టు సిబ్బంది, ఇమిగ్రేషన్ అధికారులు అందించిన సేవలను మాటల్లో చెప్పలేను. వారందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నా. ప్రస్తుతం విశ్రాంతి తీసుకోవాలనుకుంటున్నా. రీసెట్ అయ్యాక నా భవిష్యత్తు ప్రణాళికల గురించి ఆలోచిస్తా అని సింధు తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. ఆల్ ఇంగ్లాండ్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ కోసం గతవారం ఇంగ్లాండ్ బయల్దేరిన సింధు..

# సంపాదకీయం

## హార్ముజ్ జలసంధి మూతతో ఆయిల్ తిప్పలు !

పిల్లికి చెలగాలటం..ఎలుకకు ప్రాణసంకటం అన్నది సామెత. ఇప్పుడు అమెరికా, ఇజ్రాయిల్ చెలగాటంతో భారత్ సహా అనేక ప్రపంచ దేశాలకు ప్రాణసంకటంగా మారనుంది. ప్రధానంగా ఇంధన రవాణా బంద్ అయితే తట్టుకోవడం కష్టమే. ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయిల్ దాడులు మధ్యప్రాచ్యాన్ని ఉద్రిక్తతల్లోకి నెట్టాయి. ఈ దాడుల్లో ఇరాన్ సుప్రీంలీడర్ ఖమేనీ మరణం తర్వాత ఆందోళనలు తారాస్థాయికి చేరాయి. ఈ యుద్ధం కేవలం రెండు దేశాలకు మాత్రమే పరిమితం కాకుండా, గల్ఫ్ లోని యూఏఈ, సౌదీ అరేబియా, కువైట్, ఖతార్, బహ్రెయిన్ వంటి దేశాలకు కూడా విస్తరించింది. ఇరాన్ ఈ దేశాల్లోని అమెరికన్ స్థావరాలపై మిస్సైల్స్, డ్రోన్లలో దాడులకు తెగబడుతోంది. దుబాయ్, దోహా,అబుదాబి వంటి సిటీలపై దాడులు చేస్తోంది. ఇకపోతే హార్ముజ్ జలసంధి మూసివేత, చమురు రవాణాకు ఇబ్బందులు ఏర్పడనున్నాయి. ప్రపంచ చమురు రవాణాకు అత్యంత కీలకమైన హార్ముజ్ జలసంధిని ఇరాన్ మూసేసింది. ఇది భారత్‌తో పాటు ఇతర ఆసియా దేశాలను తీవ్రంగా ప్రభావితం చేస్తుంది. గల్ఫ్ నుంచి వచ్చే చమురు ఈ మార్గం ద్వారానే రావాల్సి ఉంటుంది. ప్రపంచంలోని రోజువారీ చమురు వినియోగంలో 20 శాతం ఈ హార్మూజ్ జలసంధి నుంచే ప్రయాణిస్తుంటుంది. ఈ మార్గం గుండా వచ్చే చమురు ఎగుమతుల్లో 82 శాతం ఆసియాకు వెళ్తున్నాయి. ఇందులో భారత్, చైనా, జపాన్, దక్షిణ కొరియా వాటా ఏకంగా 67 శాతం ఉంది. భారత్ ముడి చమురులో 90 శాతం చమురును మిడిల్ ఈస్ట్ దేశాల నుంచి దిగుమతి చేసుకుంటుంది. ఇందులో 40 శాతం హార్మూజ్ జలసంధి నుంచే వస్తున్నాయి. ఇరాక్ పై అమెరికా ఇజ్రాయిల్ దళాలు దాడుల నేపథ్యంలో హార్ముజ్ జలసంధి ద్వారా ఇంధన సరఫరా అంతరాయం కలిగే అవకాశంపై ఆందోళనలు వ్యక్తమవు తున్నాయి. ఈ మార్గంలో ఏ విధమైన సంక్షోభం తలెత్తినా భారతదేశ ఆర్థిక వ్యవస్థ, ఇంధన భద్రతపై తీవ్ర ప్రభావం పడే అవకాశముందని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. భారతదేశం దిగుమతి చేసుకునే ముడి చమురులో 50 శాతానికి పైగా హార్ముజ్ జలసంధి ద్వారానే వస్తుంది. ఇది ముఖ్యంగా సౌదీ అరేబియా, ఇరాక్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, కువైట్, ఖతార్ నుంచి సరఫరా అవుతోంది. అదనంగా, భారతదేశ ఎల్ఎన్‌జీ దిగుమతుల్లో దాదాపు 60 శాతం, అలాగే ఎల్పిజి లో పెద్ద భాగం కూడా ఇదే మార్గం ద్వారా రవాణా అవుతోంది. ప్రపంచ వాణిజ్యాన్ని పర్యవేక్షించే సంస్థ 'కెప్లర్' గణాంకాల ప్రకారం, ఫిబ్రవరి 24 నాటికి రోజుకు సుమారు 2.6 మిలియన్ బ్యారెళ్ల చమురు హార్ముజ్ మార్గం ద్వారా భారతదేశానికి చేరింది. ప్రపంచ చమురు వాణిజ్యంలో సుమారు 20 శాతం, ఎల్ఎన్‌జీ వాణిజ్యంలో 30 శాతానికి పైగా ఈ జలసంధి ద్వారానే జరుగుతున్నందున, ఇక్కడి సంక్షోభం ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై కూడా ప్రభావం చూపే ప్రమాదం ఉంది. అమెరికా దాడుల ముప్పు నేపథ్యంలో శుక్రవారం ప్రపంచ చమురు ధరలు బ్యారెల్‌కు 72.87 డాలర్లకు పెరిగాయి. ఒకే రోజులో 6 డాలర్ల పెరుగుదల నమోదైంది. బ్యారెల్‌కు రూ.10 పెరుగుదల చోటుచేసుకుంటే, భారతదేశం దిగుమతులపై సుమారు 140 బిలియన్ డాలర్లు అంటే సుమారు రూ.1.27 లక్షల కోట్లు అదనంగా చెల్లించాల్సి వస్తుందని అంచనా. ఇప్పటికే దేశంలో ఇంధనం, వంటగ్యాస్ ధరల పెరుగుదల, ద్రవ్యోల్బణం వంటి సమస్యలు తీవ్రంగా ఉన్నాయి. హార్ముజ్ జలసంధిలో అంతరాయం ఏర్పడితే భారతదేశానికి గట్టి దెబ్బ అవుతుందని 'కెప్లర్' హెచ్చరించింది. దేశానికి అవసరమైన ముడి చమురులో దాదాపు 90 శాతం దిగుమతులపైనే ఆధారపడుతున్న నేపథ్యంలో, సరఫరా భద్రత కీలకంగా మారింది. రష్యన్ చమురు దిగుమతులపై కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు కూడా ఇంధన భద్రతపై ప్రభావం చూపవచ్చని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. పెట్రోలియం మంత్రి హర్దీప్ సింగ్ పూరి చెప్పిన వివరాల ప్రకారం, ఏదైనా సంక్షోభం తలెత్తితే భారత్ వద్ద 74 రోజులకు సరిపడా చమురు నిల్వలు ఉన్నాయి. అయితే, మొత్తం పెట్రోలియం నిల్వల్ని 90 రోజులకు పెంచాలని కేంద్రం భావిస్తోంది. ఏపీ, కర్ణాటక రాష్ట్రాల్లోని భూగర్భంలోని గుహల్లో భద్రపరిచిన స్ట్రాటజిక్ పెట్రోలియం రిజర్వ్ సుమారుగా 9.5 రోజులకు సరిపోతుంది. దీనికి తోడు చమురు మార్కెటింగ్ కంపెనీల వద్ద అందుబాటులో ఉన్న ముడి చమురు, పెట్రోలియం ఉత్పత్తుల నిల్వ సామర్థ్యం సుమారుగా 67 రోజులకు సరిపడా ఉంది. ఒక బారెల్ ధర ఒక డాలర్ పెరిగితే భారత్ ఏడాదికి 1.4 బిలియన్ డాలర్లు అదనపు ఖర్చు భరించాల్సి వస్తుంది. దీనికి తోడు గ్యాస్ ధరలు కూడా పెరుగుతాయి. భారత్ తన అవసరాలకు అవసరమైన గ్యాస్‌లో 50 శాతం దిగుమతులపైనే ఆధారపడి ఉంది. ప్రస్తుతం, హార్ముజ్ జలసంధి మూతపడినా, రష్యన్ ఆయిల్ భారత్‌కు అందుబాటులో ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. దీనితోడు వెనిజులా ఆయిల్ కూడా భారత్ కొనుగోలు చేస్తోంది. ఇప్పటికప్పుడు భారత్‌కు వచ్చే ఇబ్బందులు లేవు, కానీ దీర్ఘకాలం హార్ముజ్ జలసంధి మూతపడితే మాత్రం చమురు ధరలు పెరిగే అవకాశ ఉంది. అంటే అమెరికా హెచ్చిరికలు చూస్తే మరో మూడునాలుగు రోజులు యుద్ధం కొనసాగే ప్రమాదం ఉంది. ఇరాన్ అంతు చూస్తామని ట్రంప్ హెచ్చరికలు చేస్తున్నారు. కాబట్టి ఇప్పట్లో మంటలు చల్లారేలా లేవు. పైగా యుద్ధం విస్తరిస్తోంది. లెబనాన్‌పై ఇజ్రాయిల్ దాడులకు దిగింది. హిజ్బుల్ లక్ష్యంగా చేస్తున్న దాడుల కారణంగా ఇది విస్తరించడమే తప్ప ఆగిపోతుంద నుకోవడానికి లేదు. అందువల్ల భారత్ సంయమనంతో ముందుకు సాగాల్సి ఉంటుంది.

# హోలీ వేడుకల్లో ఉత్సాహ వెల్లువలు...





**మార్చి 3** నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలంలోహోలీ పండుగ సందడి మంగళవారంగ్రామాలను రంగుల మేళ విందుగామార్చింది. ఉదయం నుంచే యువత,చిన్నారులు రంగులతో వీధుల్లోకి వచ్చి పరస్పరం శుభాకాంక్షలు తెలియజే సుకుంటూ పండుగను ఉత్సాహంగా జరుపుకున్నారు.కొన్ని గ్రామాల్లో సంప్రదాయబద్ధంగా కామదహనం నిర్వహించి, గ్రామ పెద్దల ఆశీస్సులతో రంగులాట ప్రారంభించారు. డీజే సంగీతం, హోలీ గీతాలతో వాతావరణం మరింత ఉల్లాసంగా మారింది. మహిళలు, యువకులు, వృద్ధులు సమానంగా పాల్గొని పండుగ ఆనందాన్ని పంచుకున్నారు.హోలీ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు ముందస్తు చర్యలు తీసుకుని గ్రామాల్లో బందోబస్తు నిర్వహించారు. శాంతి, సామరస్య వాతావరణంలో వేడుకలు సాఫీగా ముగిశాయి.మొత్తంగా సిరికొండ మండలంలో హోలీ పండుగ ఆనందానికి, ఐక్యతకు ప్రతీకగా జరుపుకున్నారు.

## సంపూర్ణ చంద్రగ్రహణంతో ఆలయాల మూసివేత

### నేడు వేకువ జామున తిరిగి దర్శనాలు

సంపూర్ణ చంద్రగ్రహణం కారణంగా మంగళవారం ఆలయాలు మూతపడ్డాయి. సంప్రదాయ ఆచారాలను అనుసరిస్తూ రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ ప్రముఖ దేవాలయాలను తాత్కాలికంగా మూసేశారు. గ్రహణం ముగిసిన అనంతరం శుద్ధి కార్యక్రమాల తర్వాత మాత్రమే భక్తులకు దర్శనానికి అనుమతి ఇస్తారు. చంద్రగ్రహణం కారణంగా తిరుమల తిరుపతి దేవస్థానాల పరిధిలోని దాదాపు ఆలయాలన్నీ ఉదయం 9 గంటల నుంచి రాత్రి 7.30 గంటలకు వరకు మూసివేసారు. అనంతరం ఆలయ శుద్ధి కార్యక్రమాలు పూర్తి చేసిన తర్వాత రాత్రి 8.30 గంటల నుంచి భక్తులకు దర్శనాలు పునఃప్రారంభం అవుతాయి. గ్రహణం నేపథ్యంలో టీటీడీ నిర్వహిస్తున్న అన్నప్రసాద వితరణ కేంద్రాలు కూడా తాత్కాలికంగా నిలిపివేశారు. చంద్రగ్రహణం కారణంగా దర్శన సమయాల్లో మార్పులు చోటుచేసు కున్నందున, భక్తులు ముందస్తుగా సమాచారం తెలుసుకుని తమ ప్రయాణాలను ప్లాన్ చేసుకోవాలని టీటీడీ విజ్ఞప్తి చేసింది. అలాగే, ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీశైలం, సింహాచలం, ద్వారకా తిరుమల అత్యంత ప్రసిద్ధ హిందూ పుణ్యక్షేత్రాలతో సహా పలు ఆలయాలు మూసివేశారు. సంపూర్ణ చంద్రగ్రహణం సందర్భంగా తెలంగాణలోని పలు ప్రముఖ ఆలయాలను తాత్కాలికంగా మూసేశారు. జగిత్యాల జిల్లాలోని ధర్మపురి లక్ష్మీ నరసింహస్వామి ఆలయాన్ని ఉదయం 9 గంటలకు మూసేశారు. తిరిగి బుధవారం ఉదయం సంప్రోక్షణ, అభిషేక పూజల తర్వాత భక్తులకు దర్శనం కల్పిస్తారు. నిర్మల్ జిల్లా బాసర ఆలయాన్ని కూడా మూసివేశారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం, శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంతో పాటు అనుబంధ ఆలయాలు ఉదయం 6.15 నుంచి సాయంత్రం 7.15 వరకు మూసివేసారు. అనంతరం పుణ్యాహవాచనం, సంప్రోక్షణ నిర్వహించి భక్తులకు దర్శనం అనుమతిస్తారు. యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో ప్రధాన ఆలయంతో పాటు ఉప ఆలయాలు కూడా మూసివేసారు. బుధవారం తెల్లవారుజామున 3 గంటలకు ఆలయం తెరిచి శుద్ధి, సంప్రోక్షణ నిర్వహించి, అనంతరం నిత్యపూజల తర్వాత దర్శనాలు ప్రారంభిస్తారు. ఓదెల మల్లిఖార్జున స్వామి ఆలయాన్ని గ్రహణం కారణంగా మూసి వేసారు. ఉదయం సంప్రోక్షణ, అభిషేక పూజల అనంతరం భక్తులకు అనుమతి ఇస్తారు. కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి ఆలయాన్ని ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 7.30 వరకు మూసివేసారు. ఆలయ శుద్ధి, సంప్రోక్షణ తర్వాత భక్తులకు దర్శనం కల్పిస్తారు. భక్తులు ఆలయ సమయాలను గమనించి దర్శనానికి రావాలని అధికారులు సూచిస్తున్నారు



## వన్యప్రాణుల దినోత్సవంపై అవగాహన కార్యక్రమం...

నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలంలోని ఎస్టి బాలుర ఆశ్రమ పాఠశాలలో ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవాన్ని పురస్కరించుకుని సిరికొండ మండలంలోని ఎస్టీ బాలుర ఆశ్రమ పాఠశాలలో అటవీ శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు అడవుల సంరక్షణ, వన్యజీవుల ప్రాధాన్యతపై సమగ్రంగా వివరించారు.అటవీ క్షేత్రాధికారి కె. నర్సింగరావు మాట్లాడుతూ, ప్రకృతి సమతుల్యత కాపాడాలంటే అడవులను రక్షించడం అత్యంత అవసరమని చెప్పారు. వన్యప్రాణులు దేశ ఆస్తి అని, వాటి పరిరక్షణలో ప్రతి పౌరుడూ తన వంతు బాధ్యత నిర్వర్తించాలని సూచించారు. భవిష్యత్ తరాలకు పచ్చని వాతావరణం అందించాలంటే యువత ముందుండాలని ఆయన అభిప్రాయపడ్డారు.విద్యార్థులు తమ కుటుంబ సభ్యులు, గ్రామస్థులకు వన్యప్రాణుల సంరక్షణ అవసరాన్ని తెలియజేయాలని కోరారు. ఇదిలా ఉండగా, కమ్మర్‌పల్లి రేంజ్ పరిధిలో పెద్దపులి సంచారం ఉన్న నేపథ్యంలో గ్రామాల ప్రజలు జాగ్రత్తలు పాటించాలని అటవీ శాఖ హెచ్చరించింది.అనుమానాస్పద కదలికలు గమనించిన వెంటనే అధికారులకు సమాచారం అందించాలని, రాత్రి వేళల్లో అడవి ప్రాంతాలకు వెళ్లకుండా అప్రమత్తంగా ఉండాలని అన్నారు.



## కెసిఆర్ హోలీ శుభాకాంక్షలు



రాష్ట్ర ప్రజలకు మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల్లో హోలీ కొత్త ఆశలు, విశ్వాసాలు నింపాలని ఆకాంక్షించారు. ప్రజలందరి నడుమ ప్రేమాభిమానాలను విరజిమ్మే రంగుల పండుగగా, హోలీ పండుగ భారతీయ సంప్రదాయంలో ప్రత్యేకతను సంతరించుకున్నది అని కేసీఆర్ అన్నారు. ఆకులు రాలే శిశిరం నుంచి కొత్త చిగురులు తొడిగే వసంతానికి బాటలు వేస్తూ, ప్రకృతిలో నూతనత్వానికి సూచకంగా హోలీ నిలుస్తుందని కేసీఆర్ తెలిపారు. ఆశలు అడుగంటి ఉన్న తెలంగాణ ప్రజల్లో, కొత్త ఆశలు విశ్వాసాలు తిరిగి పుంజుకోవాలని, ప్రజల నడుమ మరింతగా సహోదరతత్వం పెంపొందాలని హోలీ సందర్భంగా కేసీఆర్ ఆకాంక్షించారు.

## బస్సులో అకస్మాత్తుగా మంటలు

### పూర్తిగా కాలిపోయిన బస్సు..తప్పిన ముప్పు

విశాఖ నగరంలోని రుషికొండ బీచ్ రోడ్డులో మంగళవారం ఉదయం భారీ ప్రమాదం తప్పింది. ఓ ప్రైవేటు బస్సులో ఒక్కసారిగా మంటలు చెలరేగి పూర్తిగా దగ్ధమైంది. ఆ సమయంలో బస్సులో ఎవరూ లేకపోవడంతో ప్రాణాపాయం తప్పింది. మంటలు అంటుకోగానే డ్రైవర్ చాకచక్యంగా బస్సులో నుంచి దూకి తప్పించుకున్నాడు. నగరంలోని గవర్నర్ బంగ్లా ప్రాంతం నుంచి భీమిలిలోని ఓ ప్రైవేటు పాఠశాలకు వెళ్లేందుకు ఉదయం 6 గంటల సమయంలో బస్సు బయలుదేరింది. రుషికొండ సమీపంలోకి రాగానే ఇంజిన్ భాగం నుంచి దట్టమైన పొగలు రావడాన్ని గమనించిన డ్రైవర్ రాజేష్, వెంటనే అప్రమత్తమై బస్సును రోడ్డు పక్కకు నిలిపి కిందకు దిగిపోయారు. చూస్తుండగానే మంటలు బస్సు మొత్తానికి వ్యాపించాయి. ప్రమాద సమయంలో బస్సులో ప్రయాణికులు ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. షార్ట్ సర్క్యూట్ కారణంగానే ఈ ప్రమాదం సంభవించి ఉంటుందని ప్రాథమికంగా భావిస్తున్నారు. స్థానికుల సమాచారంతో అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలు అదుపు చేశారు. ఈ ఘటనపై పీఎం పాలెం పోలీసులు విచారణ చేపట్టారు.



## ముచ్చర్ల లో హోలీ సంబరాలు...

సంగారెడ్డి జిల్లా హత్నూర మండల కేంద్రమైన ముచ్చర్ల గ్రామంలో హోలీ పండగ వాతావరణం నెలకొంది. సోమవారం రాత్రి ముచ్చర్ల గ్రామంలో కామదహన కార్యక్రమాన్ని సంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. మండల కేంద్రమైన ముచ్చర్ల గ్రామం లో హోలీ నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ క్రమంలోనే సోమవారం రాత్రి గ్రామంలోని కాముడి దహనం చేసి ప్రత్యేక పూజలు చేశారు. సోమవారం రోజు గ్రామంలోని ప్రధాన వీధుల్లో కూడా యువకులు గ్రామ ప్రజలు, చిన్నారులు ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ యాదగిరి మాట్లాడుతూ. మనిషిలోని చెడు ఆలోచనలు నశించి, అందరి జీవితాల్లో వెలుగులు నిండాలి అనే ఆకాంక్షతో యువకులు. చిన్నారులు. ప్రజలు గ్రామస్థులు అందరూ కలిసికట్టుగా ఈ హోలీ వేడుకలు ఘనంగా నిర్వహించుకుని ఒకరికొకరు హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ శ్రీకాంత్. టి.పి.హెచ్.పి.ఎస్ నర్సాపూర్ అధ్యక్షులు మీనంపల్లి శ్రీశైలం. చాకలి మహేందర్. రాజు. నరేందర్.లింగం.మహేందర్. లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



# ఏజెన్సీ, చిత్తూరుల్లో ఏనుగుల సమస్య పరిష్కరించాం

## హనుమాన్ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టిన డిప్యూటి సిఎం

## అటవీ సరిహద్దు గ్రామాల్లో అలర్ట్ వ్యవస్థ ఏర్పాటు

## ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవం సందర్భంగా పవన్ కళ్యాణ్

**అమరావతి,మార్చి 3 :**

రాష్ట్రంలోని ఏజెన్సీ ప్రాంతాలు, చిత్తూరు జిల్లాలో ఏనుగుల సమస్యను పరిష్కరించామని ఎపి డిప్యూటి సిఎం పవన్ కల్యాణ్ అన్నారు. మంగళవారం వన్యప్రాణుల సంరక్షణ కోసం ఎపి ప్రభుత్వం 'హనుమాన్' ప్రాజెక్టు ప్రారంభోత్సవంను మంగళగిరిలో నిర్వహించారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. అటవీ సరిహద్దు గ్రామాల్లో అలర్ట్ వ్యవస్థ ఏర్పాటు చేశామన్నారు. రాష్ట్ర అటవీశాఖ చరిత్రలో ఇదో కీలక అడుగు అని చెప్పారు. వన్యప్రాణులు, మనుషుల మధ్య సంఘర్షణ తగ్గించేందుకే ఈ ప్రాజెక్టును చేపట్టామన్నారు. ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవం సందర్భంగా మంగళగిరి ఏపీఎస్పీ బెటాలియన్ ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి కందుల దుర్గేశ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మానవ - వన్యప్రాణుల సంఘర్షణను నివారించి, సహాయం అందించే 'హనుమాన్' ఫౌండేషన్ ప్రాజెక్టును డిప్యూటీ సీఎం ప్రారంభించారు. జీపీఎస్ ట్రాకింగ్ సిస్టమ్‌ను కూడా ఆవిష్కరించారు. అనంతరం ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ.. ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవం సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర అటవీ శాఖ చరిత్రలో నేడు కీలకమైన రోజన్నారు. హనుమాన్ ప్రాజెక్టు ద్వారా మానవ - వన్యప్రాణి సంఘర్షణను తగ్గించడమే లక్ష్యమని చెప్పారు. వన్యప్రాణుల వల్ల పంట నష్టం, ప్రాణ నష్టం జరగకుండా ఈ ప్రాజెక్టు సహాయపడుతుందని తెలిపారు. ఏదైనా ఘటన జరిగిన వెంటనే స్పందించి సహాయ చర్యలు చేపట్టడం, పరిహారం అందించడం హనుమాన్ ఫౌండేషన్ బాధ్యత అని డిప్యూటీ సీఎం వివరించారు. ప్రాజెక్టులో 100 వాహనాలను అటవీ శాఖకు అందించామని పవన్ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 19 అత్యవసర సహాయ బృందాలను సిద్ధం చేశామని పేర్కొన్నారు. ఏడు చోట్ల అత్యవసర చికిత్స, పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత వన్యప్రాణుల దాడుల్లో గాయపడిన, మరణించిన వారికి 4 కోట్ల రూపాయల పరిహారం చెల్లించామన్నారు. మార్కెట్ విలువ ఆధారంగా పంట నష్ట పరిహారం ఇస్తున్నామని వెల్లడించారు. కర్ణాటక నుంచి కుంకీ ఏనుగులు తెచ్చి అడవి ఏనుగులను కట్టడి చేశామని ఉపముఖ్యమంత్రి చెప్పారు. వన్యప్రాణి సంరక్షణను బాధ్యతగా చేపట్టామని డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ భూమిపై మనుషులతో పాటు జంతువులకూ స్థానం ఉందని ఆయన అన్నారు. హనుమాన్ ప్రాజెక్టును పకడ్బంధీగా రూపొందించిన అటవీ శాఖ అధికారులకు అభినందనలు తెలిపారు. ఈ ప్రాజెక్టులో స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యం కూడా తీసుకుంటామని పవన్ కళ్యాణ్ ప్రకటించారు. కార్యక్రమంలో అటవీ శాఖ ఏర్పాటు చేసిన వన్యప్రాణుల సంరక్షణ ప్రదర్శనను పవన్ తిలకించారు. అటవీ వన్యప్రాణి సంరక్షణలో పాలుపంచుకున్న అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, వాలంటీర్లకు ప్రశంసా పత్రాలను అందజేశారు. హనుమాన్ ప్రాజెక్టు ద్వారా అటవీ శాఖకు రెస్క్యూ వాహనాలు, అంబులెన్సులను డిప్యూటీ సీఎం పవన్ అందజేశారు.



# అటవీశాఖ హనుమాన్ ప్రాజెక్ట్

## జల్‌జీవన్ తదితర పనులపై చర్చ

## సిఎం చంద్రబాబుతో పవన్‌కళ్యాణ్ భేటీ

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడితో ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మంగళవారం భేటీ అయ్యారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, ఆర్‌డబ్ల్యూఎస్, అటవీ శాఖలకు సంబంధించిన వివిధ అంశాలపై ఇరువురు చర్చించారు. జల్ జీవన్ మిషన్ పనుల పురోగతి, నిధుల వినియోగం, పంచాయతీరాజ్ శాఖ పరిధిలోని రోడ్ల అభివృద్ధికి కేటాయించిన నిధులు, నియోజకవర్గాల వారీగా జరిగిన కేటాయింపులు తదితర అంశాలపై ఈ సమావేశంలో చర్చించారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ పంచాయతీల్లో చేపట్టిన 'మ్యాజిక్ డ్రెయిన్స్' పనుల గురించి సీఎంకు డిప్యూటీ సీఎం వివరించారు. అన్ని పంచాయతీల్లో ఈ తరహా డ్రెయిన్లు నిర్మించడం ద్వారా పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా అమలు చేయాలని ఇరువురు చర్చించారు. నీటిపారుదల శాఖ పరిధిలోని డ్రైనేజీల్లో పూడిక తీత అంశాన్ని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రస్తావించారు. వేసవిలోనే పూడిక తీత పనులు చేపట్టి.. రైతులు పంటలు వేసేలోపు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని వెల్లడించారు. అటవీ శాఖ చేపట్టిన 'హనుమాన్ ప్రాజెక్ట్' వివరాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వివరించారు.



# అవయవదానంలో రాష్ట్రానికి ఆరోస్థానం

## కేంద్ర గణాంకాలు వెల్లడి: మంత్రి సత్యకుమార్

**అమరావతి,మార్చి 3**

అవయవదానంలో రాష్ట్రానికి ఆరో స్థానం లభించిందని వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన తాజా గణాంకాల ప్రకారం దేశవ్యాప్తంగా అవయవదానాల్లో ఏపీ ఆరో స్థానంలో నిలిచిందన్నారు. మంగళవారం జీవన్‌దాన్ కార్యకలాపాలపై మంత్రి సత్యకుమార్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత రెండు నెలల్లో రాష్ట్రంలో 64 మందికి కొత్త జీవితం లభించిందని అన్నారు. గతంతో పోలిస్తే ఈ ఏడాది అవయవదానంపై స్పందన గణనీయంగా పెరిగిందన్నారు. యువత, మధ్య వయస్సు వారిలో అవయవదానం పట్ల అవగాహన పెరుగుతున్నట్లు స్పష్టమవుతోందన్నారు. అవయవాల కోసం వేచి ఉన్న 5000 మందిలో 50 ఏళ్ల లోపు వారే అత్యధికంగా ఉన్నారని మంత్రి వెల్లడించారు. గత ఏడాది 301 అవయవమార్పుడులు జరిగాయన్నారు. 93 మంది బ్రెయిన్ డెడ్ అయిన వారి నుంచి అవయవాలు సేకరించినట్లు తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అవయవ మార్పిడి శస్త్రచికిత్సల సంఖ్యను మరింత పెరగాలని సూచించారు. ఇందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశాలు జారీ చేశారు.



# కోనసీమలో ఫైర్ క్రాకర్స్ షాపులపై దాడి


## అనుమతి లేని షాపులను సీజ్ చేసిన అధికారులు

అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని అమలాపురంలో ఫైర్ క్రాకర్స్ షాపులు, తయారీ కేంద్రాలపై పోలీసులు మెరుపు దాడులు చేశారు. అమలాపురంలో ఫైర్ క్రాకర్స్ తయారీ కేంద్రాలను పరిశీంచిన డీఎస్పీ ప్రసాద్.. అనుమతులు లేకుండా నడుస్తున్న షాపులను సీజ్ చేశారు. ఇటీవల వేట్లపాలెంలో జరిగిన్ర ÷ర్ క్రాకర్స్ యాక్సిడెంట్ నేపథ్యంలో పోలీసులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. అమలాపురంలో దీపావళి మందుల తయారీ, అమ్మకాలపై కఠిన నియంత్రణలు అమలు చేస్తున్నారు. అమలాపురం డివిజన్‌లోని ఐదు షాపులకు అనుమతులు లేకపోవడంతో సీజ్ చేశారు డీఎస్పీ. కలెక్టర్ నుంచి తగిన అనుమతులు పొందిన తర్వాత మాత్రమే షాపులు తెరవాలని స్పష్టం చేశారు. అనుమతులు లేకుండార ÷ర్ క్రాకర్స్ తయారీ లేదా అమ్మకాలు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ ప్రసాద్ హెచ్చరించారు.

# జంట హత్య కలకలం

## భార్య, అత్తను హతమర్చిన దుండగుడు

తూర్పుగోదావరి జిల్లాలో దారుణం జరిగింది. ఓ వ్యక్తి తన భార్య, అత్తను కత్తితో నరికి చంపాడు. సీతానగరం మండలం బొబ్బిలంకలో ఈ ఘటన చోటుచేసుకుంది. మృతులను లత, లక్ష్మిగా గుర్తించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సోడదాసి సీతారామరాజు, లత ప్రేమ వివాహం చేసుకున్నారు. గత కొంతకాలంగా వారి మధ్య గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో లత తన తల్లి లక్ష్మి ఇంట్లో ఉంటోంది. సోమవారం అర్ధరాత్రి అత్తగారింటికి వెళ్లిన సీతారామరాజు.. లత, లక్ష్మిలను కిరాతకంగా నరికి చంపాడు. కుటుంబ విభేదాల నేపథ్యంలో ఓ వ్యక్తి తన మొదటి భార్యతో పాటు అత్తను కత్తితో నరికి హత్య చేసిన సంఘటన స్థానికంగా కలకలం రేపింది. జననివాస ప్రాంతాల్లో ఈ ఘటన జరగడంతో భయాందోళనకు గురయ్యారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. స్థానికుల వివరాల మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.. చోడదాసి సీతారామరాజు తన మొదటి భార్య లత (30), అత్త గుమ్మడి లక్ష్మి (50)పై కత్తితో దాడి చేసి హత్య చేశాడు. అనంతరం నేరానికి ఉపయోగించిన కత్తిని గోదావరిలో పడేసి సీతానగరం పోలీస్ స్టేషన్‌లో లొంగిపోయాడు. 15 ఏళ్ల క్రితం ప్రేమించి పెళ్లి చేసుకున్న సీతారామరాజు, లతలకు ముగ్గురు పిల్లలు ఉన్నారు. కుటుంబ కలహాల కారణంగా కొంతకాలంగా విడిగా ఉంటున్నప్పటికీ.. ఒకే వీధిలో నివసిస్తున్నారు. నిందితుడు సీతారామరాజు ప్రస్తుతం మరో మహిళను వివాహం చేసుకున్నాడు. భార్యపై అనుమానమే ఈ ఘటనకు కారణమని పోలీసులు తెలిపారు. నిందితుడు గతంలోనూ ఓ హత్య కేసులో జైలుకెళ్లి వచ్చినట్లు చెప్పారు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



# స్త్రీశక్తి పథకంతో తగ్గిన రోడ్డు ప్రమాదాలు

## సిఎం చంద్రబాబుతో ప్రకాశం ఎస్పీ

## రాష్ట్రవ్యాప్తంగా అధ్యయనం చేయాలని అధికారులరు సిఎం సూచన

రోడ్డు ప్రమాదాలపై రాష్ట్రవ్యాప్తంగా అధ్యయనం చేయాలంటూ ఉన్నతాధికారులకు సీఎం చంద్రబాబు సూచించారు. స్త్రీశక్తి పథకంతో రోడ్డు ప్రమాదాలు తగ్గాయని ప్రకాశం జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు సిఎం చంద్రబాబుతో అన్నారు. దీంతో ఈ రకంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రమాదాలపై అధ్యయనం చేయాల్సి ఉందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సూపర్ సిక్స్ పథకాలను దశల వారీగా ప్రవేశపెట్టి.. అమలు చేస్తోంది. అందులో ఒక్కటి స్త్రీ శక్తి పథకం. ఈ పథకంలో భాగంగా మహిళలకు ఉచితంగా ఆర్టీసీ బస్సులో ప్రయాణం కల్పించారు. ఈ పథకంతో రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలు గణనీయంగా తగ్గుతున్నాయి. ఈ మేరకు ప్రకాశం జిల్లా పోలీసుల అధ్యయనంలో వెలుగులోకి వచ్చింది. మంగళవారం రాజధాని అమరావతిలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకాశం జిల్లా ఉన్నతాధికారులతో సమీక్షను వర్చువల్‌గా నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్డు ప్రమాద మృతుల సంఖ్య జిల్లాలో గణనీయంగా తగ్గిందంటూ సీఎం చంద్రబాబు దృష్టికి జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు తీసుకెళ్లారు. స్త్రీ శక్తి పథకం అమలుకు ఆరు నెలల ముందు, తర్వాత పోల్చుకుంటే..19 శాతం మేర మరణాలు తగ్గినట్టు ఈ జిల్లా పోలీసులు ఇచ్చిన నివేదికలో స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఇదే తరహా అధ్యయనం చేయించాలంటూ ఉన్నతాధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశించారు. గతంతో పోల్చుకుంటే ప్రకాశం జిల్లాలో10 శాతం మేర మరణాలు తగ్గినట్టు నివేదికలో వెల్లడించారు.



# విద్యుత్ వినియోగంలో అరుదైన మైలురాయి

## వేసవి ప్రారంభంలోనే 18,139 మెగావాట్ల గరిష్ట విద్యుత్ డిమాండ్

## పటిష్ట విద్యుత్ విధానం అవలంబించడంతోనే సాధ్యం

వేసవి మొదలై అప్పుడే ఎండలు ముదురుతున్నాయి. గత మూడు రోజులుగా ఎండల తీవ్రత క్రమంగా పెరుగుతోంది. ఈ క్రమంలో తెలంగాణ రాష్ట్రం విద్యుత్ వినియోగంలో మరో అరుదైన మైలురాయిని అధిగమించింది. మార్చి 3వ తేదీ మంగళవారం ఉదయం 11:01 గంటలకు రాష్ట్ర చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా 18,139 మెగావాట్ల గరిష్ట విద్యుత్ డిమాండ్ నమోదైంది. వేసవి కాలం ఇప్పుడిప్పుడే ప్రారంభమవుతున్న తరుణంలో, ఇంతటి భారీ స్థాయిలో విద్యుత్ అవసరం ఏర్పడినప్పటికీ, ఎక్కడా చిన్నపాటి అంతరాయం కూడా లేకుండా సరఫరాను కొనసాగించి రాష్ట్ర విద్యుత్ సంస్థలు తమ సమర్థతను చాటుకున్నాయి. గతేడాది మార్చిలో నమోదైన 15,623 మెగావాట్ల రికార్డును, అలాగే గత నెలలో నమోదైన గణాంకాలను ఈ కొత్త రికార్డు వెనక్కి నెట్టేసింది. రాష్ట్రంలో పారిశ్రామికాభి వృద్ధి, ఐటీ రంగ విస్తరణతో పాటు ఎత్తిపోతల పథకాలు, వ్యవసాయానికి అందిస్తున్న నిరంతర ఉచిత విద్యుత్ సరఫరా ఈ భారీ డిమాండ్‌కు ప్రధాన కారణాలని అధికారులు విశ్లేషిస్తున్నారు. ముఖ్యంగా సాగునీటి అవసరాల కోసం రైతాంగం మోటార్లను పెద్ద ఎత్తున వినియోగిస్తుండటం, పట్టణ ప్రాంతాల్లో ఏసీల వాడకం పెరగడం వంటి అంశాలు విద్యుత్ వినియోగాన్ని గరిష్ట స్థాయికి చేర్చాయి. భౌగోళికంగా చిన్న రాష్ట్రమైనప్పటికీ, విద్యుత్ డిమాండ్ విషయంలో తెలంగాణ ఇప్పుడు రాజస్థాన్ , మధ్యప్రదేశ్ వంటి పెద్ద రాష్ట్రాలతో పోటీ పడుతోంది. పంజాబ్, హర్యానా వంటి పారిశ్రామిక రాష్ట్రాల కంటే తెలంగాణలో డిమాండ్ ఎక్కువగా ఉండటం ఇక్కడి ఆర్థిక పురోగతికి నిదర్శనమని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఈ చారిత్రాత్మక ఘనతపై ఉప ముఖ్యమంత్రి , ఇంధనశాఖ మంత్రి భట్టి విక్రమార్క హర్షం వ్యక్తం చేశారు. రికార్డు స్థాయి డిమాండ్‌ను సమర్థవంతంగా హ్యాండిల్ చేసిన ట్రాన్స్‌కో, జెన్‌కో అధికారులను , సిబ్బందిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్రం ఎంతటి భారీ డిమాండ్‌నైనా తట్టుకునేలా సబ్-స్టేషన్ల పటిష్ఠత, కొత్త ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు వంటి ముందస్తు చర్యలు తీసుకోవడం వల్లే ఇది సాధ్యమైందని ఆయన పేర్కొన్నారు. రానున్న ఏప్రిల్, మే నెలల్లో విద్యుత్ డిమాండ్ 19,000 మెగావాట్లను దాటే అవకాశం ఉందని అంచనా వేస్తున్నామని, దానికి తగినట్లుగా 'సమ్మర్ యాక్షన్ ప్లాన్'తో ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి స్పష్టం చేశారు.



# ఇరాన్ అధినేతను హత్య చేసినా నోరు మెదపరా

## ఇదెక్కడి విదేశాంగ విధానమో మోడీ చెప్పాలి

## ఇరాన్‌పై దాడి గురించి మోడీకి ముందే తెలుసా

## కూటమి నేతలు కూడా ఖండించక పోవడం దారుణం

## మీడియా సమావేశంలో బివి రాఘవులు, శ్రీనివాసరావు

**విజయవాడ,మార్చి 3 :**

ఇరాన్ పై అమెరికా, ఇజ్రాయెల్ దాడి కేవలం ఇరాన్ కే పరిమితం కాకుండా ప్రపంచాన్ని తీవ్ర ఇబ్బందికి గురిచేసే స్థాయికి చేరుకుంటుందని సిపిఐ(యం) పొలిట్‌బ్యూరో సభ్యులు బివి.రాఘవులు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావులు అన్నారు. ఇరాన్ పై అమెరికా, ఇజ్రాయెల్ దాడిని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) తీవ్రంగా ఖండిస్తున్నదన్నారు. విజయవాడలో సిపిఎం ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా బివి.రాఘవులు మాట్లాడుతూ వెంటనే ఈ దాడులను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. నేడు అమెరికా పలు అబద్ధాలను చెప్పి ప్రపంచ ప్రజానీకాన్ని మభ్యపెట్టి యుద్ధాన్ని మారణహోమాన్ని సమర్ధించుకుంటుందని, ట్రంప్ ప్రయత్నాన్ని ప్రపంచ ప్రజలంతా, శాంతి కాముకులంతా ఖండించాలని కోరారు. అన్ని సందర్భాలలో భారతదేశానికి గట్టి మిత్రుడిగా ఉన్న ఇరాన్ పై మరో దేశం దాడి చేసి ధ్వంసం చేస్తుంటే దాన్ని ఖండించాల్సిందిపోయి ఇంతవరకు భారత ప్రధాని నోరు మెదపకపోవడం దుర్మార్గమన్నారు. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయిల్ దుర్మార్గంగా జరుపుతున్న దాడిని కేంద్రంలో భాగస్వామిగా ఉన్న టిడిపి, జనసేన కూటమి, ప్రతిపక్ష వైసిపి ఖండించాలని బి.వి.రాఘవులు కోరారు. ప్రధాని మోడీ ఇజ్రాయిల్ నాయకత్వంతో మాట్లాడి వచ్చిన తరువాతే ఇరాన్‌పై దాడి జరిగిందని, దాడి గురించి ముందే మోడీకి తెలిసి ఉండాలని అన్నారు. బలమైన నిఘా వ్యవస్థ ఉందని చెబుతున్న కేంద్రం దీన్ని ఎందుకు పసిగట్టలేకపోయిందో చెప్పాలన్నారు. లేక దాడి విషయం ముందే తెలిసి ఇజ్రాయిల్ ప్రధానిని కలిశారా? అదైనా బయటపెట్టాలన్నారు. ఇరాన్ అన్ని సందర్భాల్లోనూ భారత దేశానికి మంచి మిత్రుడిగా ఉందని, అయినా ఆ దేశ అధినాయకుడిని చంపేస్తే స్పందించకుండా యుఏఈలో అమెరికా ఎయిర్‌బేస్‌ను ధ్వంసం చేశారనే అంశంపై మాత్రమే స్పందించడం అన్యాయమని తెలిపారు. ఇరాన్‌పై దాడితో ప్రపంచ ఆర్థిక పరిస్థితి ముఖ్యంగా ఇండియా పరిస్థితి దెబ్బతినే అవకాశం ఉందని తెలిపారు. ఈ నేపథ్యంలో ఇరాన్‌పై దాడిని నిలిపేయాలని అన్ని దేశాలూ డిమాండు చేయాలని అన్నారు. ఇరాన్‌తో చర్చలు జరుగుతున్నాయని, సఫలమవుతున్నాయని అనుకున్న సమయంలోనే అమెరికా, ఇజ్రాయిల్ దాడి చేసి చర్చలకు విఘాతం కలిగించాయని అన్నారు. అప్రజాస్వామికంగా స్కూళ్లపై



దాడిచేసి విద్యార్థులను చంపేసిందని తెలిపారు. తమపై దాడి చేస్తారనే ఉద్దేశంతోనే తాము దాడిచేశామని ట్రంప్ చెబుతున్న మాటలు అబద్ధాలని, ఇరాన్ అటువంటి ఆలోచనలు చేయడం లేదని పెంటగాన్ నివేదిక తెలిపినా దాడి చేశారని తెలిపారు. అయితే మోడీ దెబ్బతినిపోతున్న ఇరాన్ తరుపున కాకుండా దాడి చేస్తున్న దేశం తరుపున ' మిత్రులు, శత్రువులకు తేడా తెలియకుండా వ్యవహరించారని అన్నారు. ఈ విషయంలో అమెరికా వ్యూహంలో మోడీ భాగస్వామ్యం అయ్యారని, ఇజ్రాయిల్ తరుపున స్పందించి దేశ ప్రతిష్టను దిగజార్చారని తెలిపారు. ఇరాన్‌లో శుద్ధి కేంద్రాలను ధ్వంసం చేశామని గతంలోనే చెప్పిన అమెరికా అదే సాకుతో ఇప్పుడు దాడిచేయడం అమానుషం అన్నారు. కేంద్రం తీసుకొస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై మార్చి 24వ తేదీన సిపిఎం ఆధ్వర్యాన ఢిల్లీలో ప్రదర్శన, బహిరంగ సభ నిర్వహించనున్నామని రాఘవులు తెలిపారు. ప్రజల జీవన ప్రమాణాలు దెబ్బతీసే విధంగా చట్టాలు అమలు చేస్తోందని, వాటిని ఉపసంహరించుకోవాలని డిమాండు చేస్తున్నామని అన్నారు. జీరాంజీ కొత్త చట్టాన్ని తీసుకురావడం వల్ల పేదలు ఉపాధి కోల్పోయారని, దీన్ని ఉపసంహరించాలనేది ప్రధాన డిమాండని పేర్కొన్నారు. నాలుగు లేబర్‌కోడ్‌లు వెనక్కు తీసుకోవాలని, విద్యుత్ సవరణ చట్టాన్ని, న్యూక్లియర్ లయబిలిటీ బిల్లునూ తీసుకువచ్చారని, వాటిని రద్దు చేయాలని సిపిఎం డిమాండు చేస్తోందని పేర్కొన్నారు. ఇవి కాకుండా విదేశీ విత్తన కంపెనీల కోసం సీడ్‌బిల్లును తీసుకువస్తుందని అన్నారు. మరోవైపు అమెరికా 18 శాతం ట్యాక్సు విధించిందని తెలిపారు. వీటికి వ్యతిరేకంగా సిపిఎం ఆధ్వర్యాన దేశ వ్యాప్తంగా ప్రదర్శనలు జరిపి మార్చి 24న డిల్లీలో కార్యక్రమాలు చేస్తున్నామని అన్నారు.

# బుదాన్ బాధితులకు అండగా పువ్వాడ పౌండేషన్

వెలుగుమట్ల బుదాన్ భూముల్లో నివాసం కోల్పోయిన వారికి అండగా బీఆర్ఎస్ పార్టీ ఉంటుందని కేటీఆర్ ఇచ్చిన హామీ మేరకు మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆదేశాలతో పువ్వాడ పౌండేషన్ మరియు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భోజనం మరియు మంచినీళ్లు ఏర్పాటు చేస్తున్నారు.మంగళవారం జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్సీ తాత మధుసూదన్ బాధితులకు స్వయంగా భోజనం వడ్డించారు.వారు మాట్లాడుతూ పేదల ఇళ్ళు కూల్చివేసి కాంగ్రెస్ ప్రభుత్వం అన్యాయంగా రోడ్డున పడేసి తిరిగి మంత్రులు వారిని అపహాస్యం చేస్తున్నారని అన్నారు.బాధితులకు గూడు దొరికే వరకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని వారికి న్యాయం జరిగే వరకు పోరాడతామని అన్నారు. కార్యక్రమంలో నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు,ఫ్లోర్ లీడర్ కర్నాటి కృష్ణ,మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ వ్యక్తిగత సహాయకులు రవికిరణ్,మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్,మహిళా నాయకురాలు కొల్లు పద్మ,ప్రచార కార్యదర్శి షకీనా,మాధవి నాయకులు బోజెండ్ల.రామ్మోహన్,ఆరెంపుల వీరభద్రం,ఎర్రా అప్పారావు, వీరేందర్ గౌడ్,వెంకట్,ఉస్మాన్,నారుమల్ల వెంకన్న,తిరుమల్, సతీష్,ప్రాన్సిస్ తదితరులు పాల్గొన్నారు.





# జిల్లా ప్రజలకు,పోలీసు అధికారులకు,సిబ్బందికి హోలీ పండుగ శుభాకాంక్షలు

జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా హోలీ వేడుకలు..

అధికారులు,సిబ్బందిలో స్టెప్పులతో ఉత్సాహాన్ని నింపిన జిల్లా ఎస్పీ మహేష్ బి.గీతే.

జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో హోలీ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు.జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో పోలీస్ అ ధికారులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని, పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకుం టూ సంతోషంగా వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ జిల్లా ప్రజలంద రికీ హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ,హోలీ పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆనందం,ఐక్యత,కోత్త ఉత్సాహం, వెలుగులు నింపాలని ఆకాంక్షించారు.పో లీసు కుటుంబంలో స్నేహభావం, ఐక్యత మరింత బలపడేలా ఈ వేడుకలు నిర్వహించబడినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో డిఎస్పీ నాగేంద్రచారి, సి.ఐ లు,ఆర్.ఐ లు, ఎస్.ఐ లు,సిబ్బంది పాల్గొన్నారు.



# హోలీ పర్వదినాన్ని పరిష్కరించుకొని నిర్వహించిన వేడుకల్లో పాల్గొన్న పురపాలక సంఘం అధ్యక్షురాలు శ్రీమతి జిందం కళ చక్రపాణి దంపతులు

ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి జిందం కళ చక్రపాణి మాట్లాడుతూ.. హోలీ పండుగ అనేది కేవలం రంగుల పండగ మాత్రమే కాదు ఇది మనుషుల మధ్య మానవత్వాన్ని ప్రేమ అనురాగాన్ని ఆప్యాయతలు ఐకమత్యాన్ని పెంపొందించే సాంస్కృతిక వేడుక అని అన్నారు. చెడు లక్షణాలను వదిలించుకొని మంచి లక్షణాలతో ఆదర్శప్రాయమైన జీవితాన్ని ప్రతి ఒక్కరు గడపాలని కోరుకుంటున్నాను అని ఈ సందర్భంగా అన్నారు..ఈ హోలీ పండుగ సందర్భంగా ప్రజా ప్రతినిధులకు పుర ప్రముఖులకు సిరిసిల్ల ప్రజలందరికీ హోలీ పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ ప్రతి ఒక్కరూ ప్రశాంత వాతావరణంలో కుటుంబ సభ్యులతో బంధుమిత్రులతో సంతోషంగా పర్యావరణానికి అనుకూలమైన రంగులను వాడుతూ ఈ హోలీ పండుగ సంతోషంగా నిర్వహించుకోవాలని కోరుతున్నాను అన్నారు..ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి మాట్లాడుతూ సిరిసిల్ల పుర ప్రముఖులకు నాయకులకు పట్టణ ప్రజలకు టిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులందరికీ హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.



# ఘనంగా హోలీ పండుగ సంబరాలు పాల్గొన్న భూక్యా సురేష్ నాయక్





మంగళవారం. ఖమ్మం జిల్లా ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో 7,28,29,30 వ వార్డులలో జిల్లా మరియు మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు ఘనం గా హోలీ పండుగను జరుపుకున్నారు.వసంత ఋతువుకు ఆహ్వానం...చెడుపై విజయం సాధించిన తరుణం రంగు రంగుల సంబురాల వేడుక...ప్రేమ, ఐక్యత, స్నేహానికి ప్రతీక.హానికరమైన రసాయనాలకు దూరంగా ఉండి, సహజ సిద్ధమైన రంగులను వాడి మనసులను సప్తవర్ణ శోభితం చేసుకోవాలని కోరుకుంటూ... జిల్లా ప్రజలకు హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ మరియు 7 వ వార్డు కౌన్సిలర్ బుర్ర మహేష్, 29 వ వార్డు కౌన్సిలర్ వెంపటి ఉమా వెంకటేశ్వర్లు, మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు నూకల రామ్మోహన్ రెడ్డి, కొట్టం శిరీష రంజిత్ రెడ్డి,షాబాదు సైది రెడ్డి,కళ్లెం శేషిరెడ్డి,ఉపేంద్ర రెడ్డి, రాకేష్ రెడ్డి, సురేష్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి,నరేష్,రమేష్, కిరణ్,సతీష్ రెడ్డి,వెంపటి కోటయ్య, మురళి,శివలింగం,భద్రా చారీ తదితరులు ఉన్నారు

# ముగిసిన డిసిసి అధ్యక్షుల శిక్షణా శిబిరాలు

ముఖ్య అతిథులుగా రాహుల్ గాంధీ హాజరు



గత నెల ఫిబ్రవరి 21 వ తారీఖు నుండి వికారాబాద్ జిల్లా హరిత గార్డెన్లో ప్రారంభమైన ఆంధ్రప్రదేశ్ మరి తెలంగాణ రాష్ట్రాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుల శిక్షణ శిబిరాలు మార్చి 2 వ తేదీతో ముగిసింది ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఈ ముగింపు కార్యక్రమానికి ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు, భావి భారత ప్రధాని లోక్ సభ పక్షనేత రాహుల్ గాంధీ హాజరయ్యారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. నేడు దేశంలో జరుగుతున్న అవినీతి అక్రమాలు గురించి వివరించడం జరిగింది అని తెలిపారు.దేశంలో ఉన్నట్టు వంటి స్థితిగతులు భవిష్యత్తులో భారతదేశం ఎదుర్కోబోతున్న సమస్యల పైన, అదేవిధంగా నేడు దేశంలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కుంటున్న అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి సంక్షేమం గురించి ప్రభుత్వాలు తీసుకోవాల్సిన చర్యలు పై జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులకు దిశా నిర్దేశం చేయడం జరిగింది అని తెలిపారు.అదే విధంగా మతతత్వ పార్టీల నుండి ఈ దేశాన్ని ఎలా కాపాడుకోవాలి, బడుగు బలహీన వర్గాలు ముఖ్యంగా మైనారిటీలు, స్త్రీలు ఈ దేశం లో ఎదుర్కొన్నటువంటి అనేక సమస్యలు సవాళ్లు, కాంగ్రెస్ పార్టీని గ్రామాల నుండి ఎలా బలోపేతం చేయాలి, పార్టీ నిర్మాణం గ్రామాలనుంచి రాష్ట్రం వరకూ నిర్మాణం ఎలా ఉండాలి, అలాగే అమెరికా చైనాల ఆధిపత్యంలో బలవుతున్న చిన్న చిన్న దేశాలు అలాగే అమెరికాకు వత్తాసు పలుకుతున్న నరేంద్ర మోడీ భవిష్యత్తులో భారతదేశం అనేక సమస్యలు సామాజిక ఆర్థిక సమస్యల గురించి మతతత్వ పార్టీల నుంచి పొంచి ఉన్న ప్రమాదం గురించి దేశంలోని వనరులన్నీ అంబానీ ఆధానీ ల పరం ఎలా చేస్తున్నారు, భారతీయ జనతా పార్టీ నాయకత్వంలో అలాగే దేశంలో గిగ్ వర్కర్లు ఎదుర్కొంటున్నటువంటి అనేక సమస్యలు, వారి సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్ర ప్రభుత్వం తీసుకోవాల్సినటువంటి చట్టపైనటువంటి చర్యలు మీద సుదీర్ఘంగా దాదాపు మూడు గంటలపాటు రాహుల్ గాంధీ వివరించడం జరిగింది అని తెలిపారు.ముఖ్యంగా స్వాతంత్రం రాకమందు స్వతంత్రం వచ్చిన తర్వాత కాంగ్రెస్ పార్టీ పాత్ర కాంగ్రెస్ పార్టీ అవశ్యకత ఎలా ఉంది అనేటువంటి అనేకంశాలపై రాహుల్ గాంధీ క్లుప్తంగా వివరించడం జరిగింది. రాహుల్ గాంధీని విమర్శించే స్థాయి కె టి ఆర్ కు లేదని అనవసర ఆరోపణలు చిల్లరగా మాట్లాడటం మానుకోవాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ హితవు పలికారు.

# బతికుండగానే డెత్ సర్టిఫికెట్లు సృష్టించి రూ.1.52 కోట్లు కొట్టేశారు

భద్రాచలం ఎల్ఐసీ బ్రాంచ్ కార్యాలయంలో భారీ మోసం వెలుగులోకి వచ్చింది. నకిలీ పత్రాలతో నిరుపేదలపై ఇన్సూరెన్స్ తీసుకుని.. ఆపై వారు చనిపోయినట్లుగా చిత్రీకరించి కోట్లు కాజేసినట్లు తెలిసింది. ఈ ఘరానా మోసం ద్వారా దాదాపు రూ.1.52 కోట్లను కాజేసినట్లుగా తేలింది.బత్తికున్నవారి పేరు పై మరణ ధ్రువీకరణ పత్రాలు సృష్టించి భీమా సొమ్ము స్వాహా... భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక నియోజకవర్గం. అశ్వాపురం మండలానికి చెందిన అలవాల వెంకటేశ్వర్లు మరియు సరస్వతి అనే ఏజెంట్లు ఓ ముఠాగా ఏర్పడ్డారు. ఎల్ఐసీ నిబంధనల్లో లొసుగులను ఆసారాగా చేసుకున్నారు. నేరుపేదల పేరిట నకిలీ పత్రాలతో పాలసీలు తీసుకున్నారు. అనంతరం వారు చనిపోయినట్లుగా తప్పుడు మరణ ధ్రువీకరణ పత్రాలను సృష్టించారు. అలా కోటిన్నర రూపాయలకు పైగా కాజేశారు. క్షేత్రస్థాయిలో విచారణ చేయాల్సిన యంత్రాంగం సైతం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించడం గమనార్హం.అంతా అయిపోయి, ఖజానా ఖాళీ అయ్యాక గానీ ఎల్ఐసీ బ్రాంచ్ నిర్వాహకులకు అసలు విషయం బోధపడలేదు. అంతర్గత తనిఖీల్లో ఈ అక్రమాలు బయటపడటంతో లబోదిబోమంటూ వారు పోలీసులను ఆశ్రయించారు. ప్రస్తుతం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.




# జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం లో ఘనంగా హోలీ సంబరాలు

- జగిత్యాల జిల్లా ప్రజలకు ,పోలీసు అధికారులకు, సిబ్బందికి హోలీ పండుగ శుభాకాంక్షలు - జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపీఎస్



**జగిత్యాల టౌన్ మార్చి 03**

జిల్లా పోలీస్ కార్యాలయంలో హోలీ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. పోలీస్ అధికారులు మరియు సిబ్బంది తో ఉత్సహంగా, సంతోషంగా హోలీ వేడుకలు నిర్వహించడం జరిగింది. హోలీ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ గారు జిల్లా ప్రజలందరికీ హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ రంగుల పండుగ హోలీ అందరికీ సంతోషం కలగాలని, మీ జీవితాల్లో కొత్త ఉత్సాహాన్ని, వెలుగులను నింపాలని ఆకాంక్షించారు. ఈ యొక్క వేడుకల్లో డీఎస్పీలు వెంకటరమణ, రఘు చందర్, రాములు, సిఐలు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, మరియు ఎస్.ఐలు, ట్రాఫిక్ ఎస్ఐ లు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# కారేపల్లి రేంజ్‌లో ఘనంగా ప్రపంచ వన్యప్రాణి దినోత్సవ వేడుకలు

కారేపల్లి, వన్యప్రాణులు మరియు మొక్కల ప్రాముఖ్యతను చాటిచెప్పే లక్ష్యంతో ఐక్యరాజ్యసమితి ప్రకటించిన ప్రపంచ వన్యప్రాణి దినోత్సవాన్ని (డబ్ల్యూ డబ్ల్యూ డి) పురస్కరించుకొని, నేడు కారేపల్లి రేంజ్ పరిధిలో అటవీ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో మరియు మానవ జీవనానికి మద్దతు ఇవ్వడంలో వన్యప్రాణుల పాత్రను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.

**ముఖ్య అంశాలు:**

ఈ ఏడాది ఇతివృత్తం (తేమ): 2026 సుగంధ మొక్కలు: ఆరోగ్యం, వారసత్వం మరియు జీవనోపాధిని సంరక్షించడం" అనే నినాదంతో ఈ వేడుకలు జరిగాయి.ప్రజల భాగస్వామ్యం: కారేపల్లి రేంజ్ అటవీ శాఖ సిబ్బంది మరియు స్థానిక ప్రజలు ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అటవీ సంరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు పలు కార్యక్రమాలు చేపట్టారు.అధికారుల సందేశం: ఈ సందర్భంగా అటవీ అధికారులు మాట్లాడుతూ, భావి తరాల మనుగడ కోసం జీవవైవిధ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. వన్యప్రాణుల సంరక్షణలో ప్రజలు స్వచ్ఛందంగా భాగస్వాములు కావాలని వారు పిలుపునిచ్చారు.మెరుగైన భవిష్యత్తు కోసం ప్రకృతిని మరియు వన్యప్రాణులను రక్షించుకుందాం అనే ప్రతిజ్ఞతో ఈ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. అటవీ శాఖ, కారేపల్లి రేంజ్.





# పచ్చదనం, పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం

## గ్రామాల పరిశుభ్రతకు సహకరించాలి

## ప్రజల భాగస్వామ్యంతోనే సమగ్ర అభివృద్ధి ముచ్చర్ల







తోనే గ్రామాలు సమగ్ర అభివృద్ధి సాధ్యమని, గ్రామాల పరిశుభ్రత కు ప్రజలందరూ సహకరించాలని కామేపల్లి మండలం, ముచ్చర్ల సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ అన్నారు. సోమవారం ముచ్చర్ల గ్రామం లోని వివిధ వార్డులు, ప్రధాన రహదారులలో పంచాయతీ సిబ్బంది ఆధ్వర్యంలో పరిశుభ్రత పనులు చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ జాయ్ లూసీ మాట్లాడుతూ.. ప్రజల సహకారంతో "స్వేచ్ఛ తెలంగాణ" నెరవేరుతుందని, దీనికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడంలో ప్రజలు భాగస్వా మ్యం కావాలని, చెత్తను ఎక్కడబడితే అక్కడ వేయకుండా ఇంట్లో చెత్త బుట్టలను ఏర్పాటు చేసుకుని చెత్తబుట్ట లోనే వేయాలని అన్నారు. గ్రా మపంచాయతీ ట్రాక్టర్ వచ్చినప్పుడు వారికి ఇవ్వాలని, అలా చేయక పోతే గ్రామం అపరిశుభ్రంగా ఉండడంతో దోమలు వ్యాపించి విషజ్వరాలు, ఇతర వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని అన్నారు. గ్రామ అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రేగళ్ల ఉమా, పంచాయతీ కార్యదర్శి పి. అనురాధ, పంచాయతీ సిబ్బంది అనంత రాములు, పుల్లయ్య, మల్లికార్జున్, శివ, నాగరాజు, హైమద్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# బయ్యారంలో ఘనంగా హోలీ సంబరాలు

బయ్యారం మండల వ్యాప్తంగా హోలీ వేడుకలు ప్రజలు కులమతాలకు అతీతంగా ఆనందంగా రంగులు చల్లుకొని ఆనందోత్సహాల మధ్య జరుపుకున్నారు.మండల కేంద్రంలో హోలీ సంబరాలు అంబరాన్ని తాకాయి.చిన్నా,పెద్దా అంతా కూడా రంగులు చల్లుకుంటూ హోలీ జరుపుకుంటున్నారు.పల్లెల్లో ఉల్లాస వాతావరణం నెలకొనగా ఉత్సహంగా చిన్నారులు ఉత్సాహంగా కేరింతలు కొట్టారు.బయ్యారం పోలీస్ స్టేషన్ లో సీఐ రవీందర్ సిబ్బందితో కలిసి హోలీ వేడుకలు ఘనంగా నిర్వహించారు.బయ్యారం సర్పంచ్ గుగులోత్ శాంతి కిషన్ నాయక్ మండల కేంద్రంలో హోలీ వేడుకలలో పాల్గొన్నారు,జగ్గుతండ గ్రామపంచాయతీలో ఉపసర్పంచ్ గుంజ వీరస్వామి కుటుంబసభ్యులతో కలిసి హోలీ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.



# అక్రమ కేసు కొట్టివేత

## ప్రజా వ్యతిరేక ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసును కొట్టివేసిన ఫస్ట్ అడిషనల్ కోర్టు

గత ప్రభుత్వ హయాంలో హిందూ వాహిని కార్యకర్తలపై కేసు .గో సంరక్షణ చేస్తుండగా గో రక్షకుల పై పోలీసులు కేసు పెట్టారని ఆరోపించిన హిందూ వాహిని జిల్లా అధ్యక్షుడు బోయిన సందీప్ కుమార్ .ఖమ్మం : 2022 లో గత ప్రభుత్వం గో సంరక్షణ చేస్తున్న హిందూ వాహిని కార్యకర్తల పై పోలీసులు అక్రమ కేసులు పెట్టారని హిందూ వాహిని జిల్లా అధ్యక్షుడు బోయిన సందీప్ కుమార్ తెలిపారు. ఫస్ట్ అడిషనల్ కోర్టు జడ్జి మంగళవారం 8 మంది హిందూ వాహిని కార్యకర్తలను నిర్దోషులు గా ప్రకటిస్తూ తీర్పు ఇచ్చారు. ధర్మ రక్షణ కోసం కృషి చేస్తున్న హిందూ వాహిని కార్యకర్తల మీద కేసులు పెట్టడం దుర్మార్గం అన్నారు. అందుకే ప్రజలు గత ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పారని, ఎవరైనా ధర్మ రక్షణకు సాయం చేయకపోయిన పర్వాలేదు కానీ ధర్మ రక్షణ చేసే వారికి హాని చేయకూడదని సూచించారు. ఇది ముమ్మాటికి అక్రమ కేసేనని ఈ కేసులో నిర్దోషులుగా కోర్టు తీర్పు చెప్పడంతో గత ప్రభుత్వం పై తాము విజయం సాధించినట్లే అవుతుందన్నారు. నోరు లేని మూగ జీవాలైన ఆవుల సంరక్షణ కోసం పోలీసులు కృషి చేయాలని కోరారు. ఈ కేసులో నిర్దోషులుగా హిందూ వాహిని జనరల్ సెక్రటరీ తలారి సాయి కార్తీక్, గవ్వలరాజు గణేష్, గోనెల రాజ్ కుమార్, మేకల దేవేందర్, ఉపేందర్ రెడ్డి, గోనెల హనీష్, బోయినపల్లి చంద్రశేఖర్ విడుదలయ్యారు.



# బీజేపీ కొత్తపల్లి జోన్ అధ్యక్షులు ముత్తునూరి హరీష్ కి మేయర్ పరామర్శ

కొత్తపల్లి జోన్ అధ్యక్షులు ముత్తునూరి హరీష్ ప్రమాదవశాత్తు కాలుకు గాయం కావడంతో కరీంనగర్ నగరపాలక సంస్థ మేయర్ కొలగాని శ్రీనివాస్ మంగళవారం రోజున హరీష్ ను పరామర్శించారు. ఈ సందర్భంగా మేయర్ ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకొని ఆరోగ్యపరంగా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. స్థానికనాయకులు, కార్యకర్తలకు మేయర్ కోలగని శ్రీనివాస్ ఈ సందర్భంగా హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు కేంచ శేఖర్, జిల్లా నాయకులు ఎర్రోళ్ల ప్రదీప్, ప్రధాన కార్యదర్శి కొప్పుల హరిప్రసాద్, గొపు మునీదర్ రెడ్డి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు



# మార్చి 8న జరుగు మహిళా దినోత్సవం సభ పోస్టర్ ఆవిష్కరణ

బయ్యారం మండలం వెంకట్రాంపురంలో కామ్రేడ్ దొరన్న స్మారక భవన్ లో మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జరుగు సభను జయప్రదం చేయాలని కోరుతూ పోస్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా పిఓ డబ్ల్యు జిల్లా కార్యదర్శి ఊకె పద్మ,పిఓ డబ్ల్యు మండల అధ్యక్షురాలు బొల్లం సోమక్క లు మాట్లాడుతూ మార్చి 8 అంటే మహిళలు తమ సమస్యలపై పోరాడాలని స్ఫూర్తి పొందిన రోజు పోరాటాల ద్వారా హక్కులు దక్కుతాయని చాటి చెప్పిన రోజు మేము మనుషులమే మాకు మానవ హక్కుల వర్తిస్తాయంటూ మహిళలు ఓటుకు కోసం ఎనిమిది గంటలు పని దినం కోసం మెరుగైన పని పరిస్థితుల కోసం అలుపెరగని పోరాటాలు చేశారు.స్ఫూర్తిదాయకమైన ఈ పోరాటాలను ఆదర్శంగా తీసుకొని మార్చి 8 ప్రపంచ శ్రామిక మహిళా పోరాట దినంగా జరుపుతూ హక్కుల కోసం పోరాడాలని 1910 లో కమ్యూనిస్టు నాయకురాలు క్లారా జెట్కిన్ ప్రతిపాదించారు. అనేక దేశాలలో ఈ పోరాట స్ఫూర్తిని ముందుకు తీసుకపోతూ ఉద్యమాలు నిర్మించారు.1975 లో ఐక్యరాజ్యసమితి కూడా తీర్మానం చేసిన తర్వాత అధికారికంగా భారత దేశంలో కూడా మార్చి 8ని అంతర్జాతీయ శ్రామిక మహిళ పోరాడు దినంగా జరుపుకుంటున్నాం. ఫలితంగా ప్రభుత్వాలు మహిళా రక్షణ.హక్కులచట్టాలు తీసుకురావడం జరిగింది.కానీ ఆ చట్టాలుఅమలుకునోచుకోకపోవడంవలనరోజురోజుకు మహిళలపై హింస.లైంగిక వేధింపులు అత్యాచారాలు. హత్యలకు. వివక్షతకు గురవుతూనే ఉన్నారు.వీటికి వ్యతిరేకంగా నిరంతర పోరాటం కొనసాగిస్తూనే,స్త్రీ పురుష సమానత్వంకై బలమైన మహిళా పోరాటాలను నిర్వహించాల్సిన అవసరం ఉందని మహిళలకు పిలుపునిచ్చారు.ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలోకొండ సాయమ్మ,రావుల వెంకటమ్మ,నందగిరి ఉపేంద్ర,సెగ్గంసమ్మక్క,కొక్కు లక్ష్మి, కమటం వినోద,కన్నెబోయిన సుజాత,రావుల ఐలమ్మ,సువార్త దొడ్డి సుజాత,ఆత్మకూరి అనూష,సింధు విజయ,చెవుల దుర్గమ్మ,ఈసం పాపమ్మ తదితరులు పాల్గొన్నారు.



# నాయకుని కుంట కబ్జా చేస్తున్నారంటూ ఆరోపణలు...?

## - కుంట కబ్జాను అడ్డుకున్న జిపిఓ...?

మండలంలోని బయ్యారం రెవిన్యూ పరిధిలో వెంకట్రాంపురం గ్రామపంచాయతీలోని నాయకుని కుంట సుమారు 12 ఎకరాల భూమి గత కొన్ని సంవత్సరాలుగా కబ్జాకు గురవుతున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు.మంగళవారం కుంటలో మట్టి పోసి డోజర్ల సహాయంతో పూడ్చివేత పనులు సాగుతుండగా గ్రామస్తులు దానిని అడ్డుకోబోయారు.దీనితో కుంట కబ్జా చేస్తున్న రైతుకు,గ్రామస్తులకు మధ్య వాగ్వివాదం చేసుకున్నట్లు సమాచారం.గ్రామస్తులు సంబంధిత రెవిన్యూ పోలీస్ అధికారులకు సమాచారం ఇవ్వడంతో,బయ్యారం గ్రామ జిపిఓ ప్రభాకర్ సంఘటన స్థలానికి చేరుకొని పనులను నిలిపివేసినట్లు తెలిసింది.కుంటకు సంబంధించిన రెవిన్యూ భూమిగా ఆధారాలు ఏమైనా ఉంటే తాహశీల్దార్ కార్యాలయంలో రెవిన్యూ పత్రాలను చూపించాలని రైతుకు సూచించారు. దీనితో కుంటలో పని చేస్తున్న డోజరు, ట్రాక్టర్ లు పనులు నిలిపివేసినట్లు గ్రామస్తులు తెలిపారు. నాయకుని కుంట కింద సుమారు 10 నుంచి 15 ఎకరాల వరకు రైతుల భూమి సాగు చేస్తున్నట్లు, కుంటకు రెండు తూములు కూడా ఉన్నాయని వాటిని సిమెంట్ తో పూడ్చివేశారని, గ్రామస్తులు నుండి ఆరోపణలు ఉన్నాయి.కుంటాపూర్చడం వల్ల కింది రైతులకు నీరు లేకపోవడంతో భూగర్భ జలాలు అడుగంటుతాయని తమ పంట పొలాలకు నీటి సదుపాయం ఉండదని ఆరోపిస్తున్నారు.కుంట కబ్జాకు గురి కాకుండా పునరుద్ధరించాలని,లేనియెడల సంబంధిత జిల్లా అధికారులకు ఫిర్యాదు చేస్తామని శోక్లాతండ గ్రామస్తులు,నాయకులు తెలిపారు. దీనిపై తాహశీల్దార్ నాగరాజును వివరణ కోరగా నాయకుని కుంటకు సంబంధించిన వివరాలు రికార్డులలో పూర్తిగా పరిశీలించి,తదుపరి చర్యలు తీసుకోనున్నట్లు వారు తెలిపారు.





# వన్యప్రాణులు అడవుల సంరక్షణ అందరి బాధ్యత

వన్య ప్రాణులు అడవుల సంరక్షణ బాధ్యత అందరిపై ఉందని బయ్యారం ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ సువచ్చాల రెడ్డి అన్నారు.ప్రపంచ వన్యప్రాణుల సంరక్షణ దినోత్సవం సందర్భంగా బయ్యారం మండల కేంద్రంలో ఫారెస్ట్ అధికారి కార్యాలయం నుండి బస్ స్టాండ్ సెంటర్ వరకు అటవీ అధికారులతో కలిసి ర్యాలీ నిర్వహించారు.వన్యప్రాణుల మనుగడపై మండల ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎఫ్ఆర్ఓ సువచ్చాల మాట్లాడుతూ అడవుల్లో చాలా రకాల జీవజాతులు నివసిస్తున్నాయని,జీవ వైవిధ్యంతో మానవ మనుగడ అడవులతో ముడిపడి ఉందని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓలు రమేష్, రవి, ఎఫ్ఎస్ఓ సాంబశివరావు, రేంజ్ బిట్ అధికారులు,బేస్ క్యాంప్ సిబ్బంది,డిఈఓ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.







# మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే గండ్ర

చిట్యాల మార్చి 3

మండలంలోని పలు గ్రామాల్లో ఇటీవల చెందిన మృతుల కుటుంబాలను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పరామర్శించారు. మండలంలోని నవాబుపేట, ముచినిపర్తి గ్రామాలకు చెందిన కసిరెడ్డి రమ, దుగ్యాల స్వ ప్న, గుండపురెడ్డి నరసింహారావు లు మృతి చెందారు. మృతుల కుటుంబా లను పరామర్శించి,చిత్రపటాలకునివాళులర్పించారు. అనంతరం దుగ్యాల స్వప్న కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో నవాబు ే ఎట గ్రామ సర్పంచ్ పర్లపల్లి రవి, మాజీ సర్పంచ్ కసిరెడ్డి సాయి సుధా రత ్నాకర్ రెడ్డి, నాయకులు సర్వ శరత్, నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు



# ఘనంగా శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం

- ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రత్యేక పూజలు
- ప్రజల సుఖశాంతుల కోసం ప్రార్థించిన ఎమ్మెల్యే
- భక్తి భావంతో సాగిన స్వామివారి కళ్యాణం
- పాల్గొన్న మండల, గ్రామ ప్రజాప్రతినిధులు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలంలోని కరకగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని సీతారాంపురం కాలనీలో ఘనంగా నిర్వహించిన శ్రీ వెంకటేశ్వం ర స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు . ఆలయ ప్రాంగణంలో భక్తుల మధ్య జరిగిన ఈ మహోత్సవం భక్తి భావంతో కొనసాగిందన్నాంర. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్ర జల సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, గ్రామాభివృద్ధి కలగాలని మనసారా ప్రార్థించారు. అనంతం రం భక్తులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ధార్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యత రను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్, మాజీ సర్పంచులు పోలేబోయిన శ్రీవాణి తిరుపతయ్య, గొగ్గలి రవి, భూక్య రాందాస్, షేక్ రఫీ, కొమరం వెంకటేశ్వర్లు, దెంచనల రాజేంద్ర ప్రసాద్, దుర్గం కన్నయ ర్య, సర్పంచులు తోలెం రమాదేవి, కొమరం సుగుణ, చౌలం కేశవరావు, పోలేబోయిన సుజాత, ఎర్రం పొట్టయ్య, తోలెం రమేష్, ఉప సర్పంచులు గాందర్ల రామనాథం, ఇర్రి వెంకన్న, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...



## బ్రదర్ టీమ్ ఆధ్వర్యంలో జమ్మికుంట కాలేజీ గ్రౌండ్‌లో హోలీ హంగామా రేన్ డాన్స్, లైవ్ డీజేతో రంగుల సందడి

ముందుగా పట్టణ ప్రజలందరికీ హోలీ శుభాకాంక్షలు. జమ్మికుంట కాలేజీ గ్రౌండ్‌లో బ్రదర్స్ టీం ఆధ్వర్యంలో నిర్వహించిన హోలీ ఫెస్టివల్ హంగామా కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు దిలీప్ మరియు జమ్మికుంట సీఐ రామకృష్ణ గౌడ్ విచ్చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. వారు యువతకు హోలీ పండుగను ఆనందంగా, కానీ బాధ్యతతో జరుపుకోవాలని సూచించారు.పట్టణం మరియు పరిసర ప్రాంతాల నుంచి యువతీ యువకులు కుటుంబ సమేతంగా భారీ సంఖ్యలో సుమారు 1000 మంది పాల్గొని రేన్ డాన్స్, లైవ్ డీజే సంగీతంతో రంగుల జల్లుల్లో సందడి చేశారు. ఈ సంవత్సరం హోలీ పండుగ రంగురంగులతో పూసుకుంటూ సంబరాలతో డ్యాన్స్ చేసుకుంటూ ఆనందంతో ఉత్సాహంతో జరుపుకున్నారు, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.బ్రదర్స్ టీం నిర్వాహకులు పాల్గొన్న వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సదుపాయాలు, భద్రతా ఏర్పాట్లు సమకూర్చడంతో కార్యక్రమం సజావుగా సాగింది. హోలీ పండుగ ఉత్సాహం, ఐక్యత, స్నేహభావాన్ని ప్రతిబింబించేలా ఈ వేడుక నిలిచింది.








## ప్రశ్నాపత్రాన్ని క్షుణ్ణంగా చదవాలి

ప్రశ్నాపత్రాన్ని చదవడానికి15 నిమిషాలు సమయం ఉంటుందని, ప్రతి విద్యార్థి పరీక్షలో ఇచ్చే ప్రశ్న పత్రాన్ని క్షుణ్ణంగా చదివి సమాధానాలు వ్రాయాలని అప్పుడే మంచి మార్కులు రావడానికి అవకాశం ఉంటుందని ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ ప్రతినిధి ఎం రాంప్రదీప్ అన్నారు. మంగళవారం నాడు మును కు ళ్ల గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు పరీక్షల పై అవగాహన కల్పించి విద్యార్థులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆంగ్ల పాఠశాల ఉపాధ్యాయిని ఏ శారద విజయభాను తదితరులు పాల్గొన్నారు.



## చిన్న బాబు కు పెద్ద కష్టం

- వైద్యానికి నిరుపేద కుటుంబ కష్టాలు
- మనసున్న వారు సహాయం చేసి ఆదుకోవాలంటున్న తల్లి దండ్రులు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,అశ్వాపురం మండలం అమ్మగారిపల్లి పంచాయితీ పరిధిలోని కుమ్మరిగూడెం ప్రాంతానికి చెందిన పాయం నరసింహరావు, రాధ ల నిరుపేద దంపతుల కుమారుడు తేజరీత్విక్ వయస్సు 2 సంవత్సరాలు ఊపిరితీత్తులో ఇన్ఫెక్షన్ వచ్చి 10 రోజుల క్రితం మణుగూరులో చూపించగా పరిస్థితి విషమంగా ఉంటే ఖమ్మం పట్టణం లోని అంకుర హాస్పిటల్ కి తీసుకొని వెళ్ళగా పరిస్థితి విషమం గా. ఉండటం తో బాబు ఐసీయూ ఉన్నాడు.. కూలిపనులు చేసుకునేవారికి వైద్యఖర్చులు భారం గా మారి ఇబ్బంది పడుతున్నారూ మీకు తోచిన సహాయం చేయండి అని దీన స్థితి లో వారు వేడుకుంటున్నారు ..మనం చేసే చిన్న సహాయం ప్రతి పైసా ఆ బాబు ప్రాణాలను కాపాడుతాయి .....కావున మంచి మనసుతో ..మీ ఆశీస్సులతో ..ఆ బాబు కి అండ గా ఉంటారని ఆశ తో... 8897728091 ఫోన్ పే పేరు..పాయం నరసింహారావు

## జెపిఆర్ ఫౌండేషన్ సేవలు అభినందనీయం

- కృష్ణసాగర్ సర్పంచ్ తాటి వాణి
- వలస ఆదివాసీలకు దోమతెరలు పంపిణీ

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం, కృష్ణ సాగర్ పంచాయితీ సర్పంచ్ తాటి వాణి..సమాజంలోని పేదలకు సేవచేయాలనే తపన అందరిలో రావాలని వాణి పేర్కొన్నారు. మంగళవారం'జెపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కృష్ణ సాగర్ గ్రామ పంచాయతీ పరిధిలోని గంగరాజు గుంపు (ఉర్ల దోసపాడు)వలస ఆదివాసీ గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సర్పంచి తాటి వాణి పాల్గొని సుమారు 45 కుటుంబాలకు దోమ తెరలు అందజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు .సమాజ సేవలో ఎనలేని సంతృప్తి దాగివుంటుందని ప్రతీ ఒక్కరూ ప్రస్తుత రోజుల్లో అభాగ్యులకు ఏదో రూపంలో అండగా నిలబడలన్నారు. ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఇడుపుల రాజు ఏజెన్సీలో వారి సేవలు అభినందనీయంమని ప్రసంసించారు.అనంతరం ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఇడుపుల రాజు మాట్లాడుతూ...ప్రజల అవసరాలను గుర్తించి రానున్న రోజుల్లో పేదలకు ఫౌండేషన్ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రకటించారు.ఈ కార్యక్రమంలో వార్డు నెంబర్ పద్దం రాజు పోడియం సాంబశివరావు కనితి దేవప్రసాద్ బాదావత్ లోక్యగారు ఉర్లదోసపాడు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.





## జీపి కార్యదర్శి మాధవి కి చేయూత నిచ్చిన మల్లెలమడుగు గ్రామస్తులు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, దుమ్ముగూడెం మండలం కొత్త దంతెనం గ్రామ పంచాయితీ కార్యదర్శి గా విధులు నిర్వర్తిస్తున్న బెక్కంటి మాధవి వృత్తి రీత్యా ప్రజలకు సేవ చేయాల్సిన కార్యదర్శి కి కష్టం వచ్చింది...నిరంతరం పని ఒత్తిడి, వ్యక్తిగత జీవితంలో ఎదురైన కష్టాల నడుమ,మాధవి కి గుండె సంబంధిత సమస్య తలెత్తింది.తక్షణ శస్త్ర చికిత్సకు సుమారు ఇరవై లక్షలు కావాలని కార్పొరేట్ వైద్యులు తెలపడంతో చేతిలో చిల్లి గవ్వ లేని మాధవి దాతల ఆపన్న హస్తం కోసం ఎదురు చూస్తుంది..విషయం తెలుసుకున్న మల్లెలమడుగు గ్రామ పంచాయితీ కార్యదర్శి జ్యోతి రెడ్డి ప్రత్యేక చొరవతో,సర్పంచ్ మచ్చా నరసింహారావు, ఉప సర్పంచ్ గాడిద మహేష్, మరియు గ్రామస్తుల సహకారంతో మాధవి కి వైద్య ఖర్చుల నిమిత్తం పది వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు... ఈ కార్యక్రమం లో రాములు, పూజిత, జోన కేత్రి, సుజాత, వెంకన్న, రవి, సుబ్బారావు, సంపత్, తదితరులు పాల్గొన్నారు.



## వెల్లటూర్ లో హోరెత్తిస్తున్న హోలీ సంబరాలు

ఉమ్మడి వెల్గటూర్ మండల వ్యాప్తంగా హోలీ వేడుకలు కులమతాలకు అతీతంగా ఆనందంగా రంగులు చల్లుకొని ఆనందోత్సహాల మధ్య జరుపుకున్నారు.మండల కేంద్రంలో హోలీ సంబరాలు అంబరాన్ని తాకాయి.చిన్నా,పెద్దా అంతా కూడా రంగులు చల్లుకుంటూ హోలీ జరుపుకుంటున్నారు.పల్లెల్లో ఉల్లాస వాతావరణం నెలకొనగా చిన్నారులు ఉత్సాహంగా కేరింతలు కొట్టారు. స్నేహితులందరూ కలిసి ఆటపాటలతో హోలీ వేడుకలు ఉత్సాహంగా జరుపుకున్నారు.







## హోలీ వేడుకల్లో ఎంఈవో

రాయికల్ పట్టణంలో మంగళవారం జరిగిన హోలీ వేడుకల్లో ఎంఈవో శ్రీపతి రాఘవులు రంగులు పూసుకున్నారు. అందరు సంతోషంగా జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయు టిఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పొన్నం రమేష్, రాష్ట్ర కార్యదర్శి లక్కడి రాజరెడ్డి, మండల అధ్యక్షులు అంతడుపుల గంగారాజం, ప్రధాన కార్యదర్శి రాపర్తి నర్సయ్య, అసోసియేట్ అధ్యక్షులు కదుకుంట్ల అభయ్ రాజ్, ఊసకోల రాము, కలవకోట కార్తీక్ తదితరులు పాల్గొన్నారు



# మాడుగులపల్లిలో రంగుల కేళి ఒక్కటైన పోలీసులు మండలాధికారి విలేకరులు





మాడుగులపల్లి మండల కేంద్రంలో హోలీ పండుగ వేడుకలు అపూర్వమైన రీతిలో జరిగాయి సాధారణంగా విధి నిర్వహణలో నిత్యం బిజీగా ఉండే పోలీస్ శాఖ, రెవెన్యూ యంత్రాంగం మీడియా ప్రతినిధులు అందరూ ఒకే చోట చేరి రంగుల పండుగను ఘనంగా జరుపుకున్నారు. స్థానిక సర్పంచ్ అర్రూరి నరేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో ఎస్సై కృష్ణయ్య ఎంపీడీవో వంశీధర్ పాల్గొన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో నిమగ్నమయ్యే పోలీసులు, మండల అభివృద్ధిలో కీలక పాత్ర పోషించే అధికారులు, ప్రజల గొంతుకగా నిలిచే విలేకరులు ఇలా అందరూ తమ హోదాలను పక్కన పెట్టి ఒకరికొకరు రంగులు పూసుకుంటూ ఆత్మీయంగా ఆలింగనం చేసుకున్నారు. ప్రభుత్వ యంత్రాంగం, ప్రజా ప్రతినిధులు మీడియా మధ్య ఉన్న ఆరోగ్యకరమైన సంబంధాన్ని ఈ వేడుక ప్రతిబింబించింది. నిత్యం వార్తల వేటలో ఉండే స్థానిక విలేకరులు, అధికారులతో కలిసి హోలీ ఆడటం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.రంగుల పండుగ సమాజంలో సోదరభావాన్ని పెంచాలని, మండల ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఈ సందర్భంగా ఎస్సై, ఎంపీడీవో ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పలువురు ముఖ్య నాయకులు, పోలీస్ సిబ్బంది పత్రికా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని నృత్యం చేస్తూ సందడి చేశారు. ఎటువంటి విభేదాలు లేకుండా అందరూ కలిసి పండుగ చేసుకోవడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు

# రాయికల్ లో ఘనంగా హోలీ వేడుకలు

రాయికల్ పట్టణంలో మంగళవారం హోలీ వేడుకలను రాయికల్ ప్రెస్ క్లబ్ జె ఏసీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక నాయకులు, యువజన సంఘాల సభ్యులతో కలిసి రంగులు చల్లుకుని శుభాకాంక్షలు తెలియజేశారు.. ఈ సందర్భంగా రాయికల్ పురపాలిక చైర్మన్ కట్కం రవీందర్ మాట్లాడుతూ హోలీ పండుగ సోదరభావం, ఐక్యతకు ప్రతీక అని అన్నారు. ప్రజలు సంతోషంగా, శాంతియుత వాతావరణంలో పండుగ జరుపుకోవాలని సూచించారు.పట్టణంలోని యువత, పిల్లలు పెద్ద సంఖ్యలో పాల్గొని హోలీ సంబరాలను ఉత్సాహంగా నిర్వహించారు. సంగీతం, నృత్యాలతో కార్యక్రమం సందడిగా సాగింది..ఇట్టి సందర్భంగా ప్రెస్ క్లబ్ అభివృద్ధి కోసం కలివచ్చే పలువురు సహకారం అభినందనీయం అధ్యక్షులు చింతకుంట సాయికుమార్. అన్నారుఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సింగిడి శంకరయ్య,కోశాధికారి కడ కుంట్ల జగదీశ్వర్, ఉపాధ్యక్షులు సింగనీ శ్యామ్ సుందర్,యచమనేని కిరణ్ రావు,,మాజీ అధ్యక్షులు వాసరి రవి మాజీ కోశాధికారి మచ్చ శేఖర్ సాంస్కృతిక కార్యదర్శి ఎద్దండి ముత్యంపు రాజు రెడ్డి,సభ్యులు గుర్రాల వేణు,బొంగిని శ్రీనివాస్, నాగమల్ల శ్రీకర్,వాసం లింబద్రి,అను పురం లింబద్రి ,కళ్లెం శ్రీనివాస్, గంగాధర సురేష్, తిగుళ్ళ గోపి,మాణిక్యం గంగాధర్,నరేష్,ఇమ్మడి విజమ్ గంట్యల ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు



# హోలీ సంబరాలు అంబరాన్ని తాకాయి

హోలీ పండగ పురస్కరించుకొని మంగళవారం దండేపల్లి మండలంలోని గ్రామాల్లో పల్లెల్లో హోలీ సంబరాన్ని తకాయి చిన్నా, పెద్దా అంతా కూడా రంగులు చల్లుకుంటూ హోలీ జరుపుకుంన్నారు ఈ పండుగ మనుషుల మధ్య ప్రేమాభిమానాలను పెంపొందించే వేదికగా ఉంటుందని, వసంతకాలంలో కొత్త ఆశలు, సుఖసంతోషాలు నిండేలా ఉండాలని రంగులు చాలుకుంటూ శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా మండల మాజీ వైస్ ఎంపీపీ ఆకుల రాజేందర్ మరియు మ్యాదరిపేట పార్దన్ కుల పటేల్ సోయం కిషన్ మాట్లాడుతూ “హోలీ, వసంత పండుగగా, వసంత కాలం, పంటల సీజన్ ప్రారంభాన్ని సూచిస్తుంది. హోలిక దహనం ద్వారా చెడును ఎదుర్కొని మంచిదే విజయం సాధిస్తుందని సూచిస్తారు. హిందూ పురాణాలలో, ప్రహ్లాద భక్తికి అవమానం తెలిపిన హిరణ్యకశిపును, అతని చెల్లి హోలికను ఉపయోగించి ప్రహ్లాదుని చంపేందుకు ప్రయత్నించిన కథను కూడా హోలీ వేడుకల్లో గుర్తు చేస్తారు.“



# పెండింగ్ లో ఉన్న కార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

## - యాజమాన్యం పై మండిపడ్డ ఏఐటీయూసీ అదనపు ప్రధాన కార్యదర్శి రంగయ్య

కొత్తగూడెం సింగరేణి కార్మికుల సమస్యలు పరిష్కరిం చాలని ఏఐటీయూసీ జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి మిరియాల రంగయ్య కోరారు. మంగళవారం శేషగిరిభవన్ లో మిరియాల రంగయ్య మాట్లాడారు. సింగరేణి సంస్థకు నూతన సి అండ్ ఎండీగా జ్యోతిబుద్ధ ప్రకాష్ రావడం చాలా సంతోషమే కానీ యాజమాన్యం కార్మిక సమస్యలపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. సి అండ్ ఎండీ స్థాయి, డైరెక్టర్ స్థాయి స్ట్రక్చర్ కమిటీ సమావేశంలో అంగీకరించిన విధంగా కార్మిక సమస్యలు పరిష్కరించకుండా కాలయాపన చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అదేవిధంగా ప్రతి రెండు నెలలకు ఒకసారి డైరెక్టర్ లెవెల్, ప్రతి మూడు నెలలకు ఒకసారి సి అండ్ ఎండీ స్థాయి లెవెల్ లో గుర్తింపు సంఘంతో సమావేశం ఏర్పాటు చేయాల్సి ఉండగా వాటినికూడా యాజమాన్యం వాయిదాలు వెయ్యడం సరైనది కాదని మండిపడ్డారు. కమిటీల పేరుతో కాలయాపన చేయడం మానుకోవాలన్నారు. మెడికల్ బోర్డు నిర్వహణ లేకపోవడంతో అనారోగ్యంతో ఉన్న కార్మికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఈ విధానాన్ని యాజమాన్యం విరమించుకోవాలని డిమాండ్ చేశారు. సొంత ఇల్లు పథకం, మారుపేర్ల సమస్యలు పరిష్కరించాలని, ఆదాయ పన్నును కోల్ ఇండియా తరహాలో యాజమాన్యమే భరించాలని కోరారు. డిస్మిస్ అయిన ఉద్యోగులకు మరోసారి అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ కార్యదర్శి వంగ వెంకట్, కార్పొరేట్ బ్రాంచ్ కార్యదర్శి ఎస్.వి.రమణమూర్తి, కొత్తగూడెం ఏరియా సహాయ కార్యదర్శి గట్టయ్య, ఎఐటియుసి నాయకులు చందయ్యా, తదితరులు పాల్గొన్నారు.




# ఇసుక అక్రమ రవాణాపై దాడులు

మండల పరిధిలోని అక్రమంగా ఇసుక తరలిస్తుండంపై స్పెషల్ టాస్క్ ఫోర్స్, స్థానిక పోలీస్ సిబ్బంది మంగళవారం ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఎస్సై నవీద్ తెలిపిన వివరాలిలా విశ్వసనీయ సమాచారంతో గుడేబల్లూర్ గ్రామ శివారులో అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఒక టిప్పర్ ,5 ట్రాక్టర్ల ను పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి పూజారి శివ గుల్బర్గా,గడ్డ మీది రమేష్, గొల్ల నర్సింహులు, పళ్ళ అంజప్ప, ఎం. రమేష్, కొలిమి రాజు, 6 మంది వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నవీద్ పేర్కొన్నారు.




# కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కోనేరు సత్యనారాయణ (చిన్ని) హోలీ శుభాకాంక్షలు



కొత్తగూడెం ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కోనేరు సత్యనారాయణ (చిన్ని) గారు హోలీ పండుగ సందర్భంగా జిల్లా ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.కొత్తగూడెం ప్రజలందరికీ, ప్రజా ప్రతినిధులకు, వైద్య సేవలందిస్తున్న డాక్టర్లకు, అమలి సోదరులకు పేరుపేరునా శుభాకాంక్షలు తెలియజేశారు. రంగుల పండుగ హోలీ ప్రతి ఇంటా ఆనందాలు, ఐక్యత, సౌభ్రాతృత్వం నింపాలని, ప్రతి కుటుంబం సుఖశాంతులతో వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సమాజంలో ప్రేమాభిమానాలు పెంపొందించి, అందరం కలిసికట్టుగా జిల్లా అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాల ప్రకారం సామాజిక సమానత్వం, సోదరభావం మరింత బలపడాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

# భద్రాద్రి కొత్తగూడెం జిల్లా క్రికెట్ టోర్నమెంట్‌కు ఘన ప్రారంభం

## కోనేరు పూర్ణచంద్రరావు చేతుల మీదుగా ప్రారంభోత్సవం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా ప్రారంభమైంది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కోనేరు పూర్ణచంద్రరావు టాస్ వేసి, తొలి బంతిని ఆడుతూ టోర్నమెంట్‌ను అధికారికంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతలో క్రీడాస్ఫూర్తి, క్రమశిక్షణ మరియు ఐక్యత భావనను పెంపొందించేందుకు ఇలాంటి క్రీడా పోటీలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. క్రీడలు శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక దృఢత్వాన్ని కూడా పెంచుతాయని తెలిపారు. ప్రతి జట్టు విజయం కోసం పోరాడినా, క్రీడాస్ఫూర్తిని కాపాడుకోవడం అత్యంత ముఖ్యమని సూచించారు.జిల్లా నలుమూలల నుంచి వచ్చిన అనేక జట్లు ఈ టోర్నమెంట్‌లో పాల్గొంటుండగా, స్థానిక క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై ఆటగాళ్లకు చప్పట్లతో ప్రోత్సాహం అందించారు. మైదానం మొత్తం ఉత్సాహంతో కళకళలాడింది. టోర్నమెంట్ నిర్వహణ కమిటీ సభ్యులు మాట్లాడుతూ, జిల్లాలో ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి రాష్ట్ర, జాతీయ స్థాయికి తీసుకెళ్లడమే తమ లక్ష్యమని తెలిపారు. విజేతలకు ఆకర్షణీయ బహుమతులు అందజేయనున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో పలువురు క్రీడా ప్రముఖులు, నిర్వాహకులు, ప్రజాప్రతినిధులు మరియు స్థానిక యువత పాల్గొన్నారు. ప్రజావార్త న్యూస్, జిల్లా ప్రతినిధి




# సీనియర్ జర్నలిస్ట్ జాబిశెట్టి కుటుంబ రావు ని పరామర్శించిన డబ్ల్యూజేఐ ప్రతినిధులు

ఖమ్మం: డబ్ల్యూజేఐ ఖమ్మం జిల్లా నాయకులు, సీనియర్ జర్నలిస్ట్ జాబిశెట్టి కుటుంబ రావు ని యూనియన్ ప్రతినిధులు మంగళ వారం పరామర్శించారు. ఇటీవల ఆయన కంటి ఆపరేషన్ చేయించుకొని ప్రస్తుతం ఇంటి వద్దే విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న యూనియన్ ప్రతినిధులు, ఖమ్మంలోని కుటుంబ రావు ఇంటికి వెళ్ళి పలకరించారు. బాగోగులు తెలుసుకొని ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కుటుంబ రావు ని పరామర్శించిన వారిలో డబ్ల్యూజేఐ రాష్ట్ర కార్యదర్శి నారా సుబ్రమణ్యేశ్వర రావు (ఎన్.ఎస్ రావు), ఖమ్మం జిల్లా కన్వీనర్ గంటెల ఆనంద్, కోకన్వీనర్లు యెన్నబోయిన శ్రీనివాస రావు, అమరనేని రామకృష్ణ, ఖమ్మం నియోజక వర్గ కన్వీనర్ కె. కళ్యాణ్ చక్రవర్తి, జిల్లా నాయకులు కట్టెకోల చిన నరసయ్య, బొడ్డుపల్లి రవీందర్ తదితరులు వున్నారు.



# పశ్చిమాసియా ఘర్షణలు ముగ్గురు భారత నావికుల మృతి

పశ్చిమాసియా ఘర్షణల్లో ఇప్పటివరకు భారతదేశానికి చెందిన ముగ్గురు నావికులు మృతి చెందినట్లు షిప్పింగ్ డైరెక్టర్ జనరల్ వెల్లడించింది. ఒమన్ తీర ప్రాంతాల్లో ఉన్న పలు వాణిజ్య నౌకలపై ఇరాన్ చేసిన దాడుల్లో ముగ్గురు భారతీయులు మృతిచెందగా మరొకరు తీవ్రంగా గాయపడినట్లు తెలిపింది. ఈ నేపథ్యంలో షిప్ ఆపరేటర్లకు అడ్వైజరీ జారీ చేసింది. గల్ఫ్ ఆఫ్ ఒమన్, హోర్ముజ్ జలసంధి, పర్షియన్ గల్ఫ్‌లో పరిస్థితులను గమనిస్తున్నామని పేర్కొంది. ఆయా ప్రాంతాల్లో క్షిపణి, డ్రోన్ కార్యకలాపాలకు సమస్యలు ఉన్నట్లు గుర్తించామని తెలిపింది. షిప్ ఆపరేటర్ల భద్రతను కచ్చితంగా దృష్టిలోఉంచుకోవాలని.. అనుమానాస్పద కార్యకలాపాలపై వెంటనే రిపోర్టు చేయాలని సూచించింది. తాజా నివేదికల ప్రకారం.. భారత జెండా ఉన్న నౌకలను బంధించినట్లు ఎటువంటి సమాచారం రాలేదని షిప్పింగ్ డైరెక్టర్ జనరల్ శ్యామ్ జగన్నాథన్ పేర్కొన్నారు. ఇప్పటివరకు రక్షించిన సిబ్బందిని స్వదేశానికి రప్పించడానికి ఒమన్‌లోని భారత రాయబార కార్యాలయం చర్యలు తీసుకుంటుందన్నారు. పశ్చిమాసియా లో ఉద్రిక్తతలు పెరుగుతున్నందున పర్షియన్ గల్ఫ్ సమీపంలో చిక్కుకొన్న భారతీయ నావికులకు తక్షణ సాయం అందించడానికి.. వారిని భారత్‌కు తరలించడానికి ప్రత్యేక ప్రతిస్పందన బృందాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

# సిరికొండలో ఘనంగా హోలీ సంబరాలు

హోలీ పండుగ ను పురస్కరించుకొని మంగళవారం ఉదయం నుండి సిరికొండలో ఘనంగాసంబరాలు జరుపుకున్నారు. యువత ఒకరికొకరు రకరకాల రంగులు చల్లి హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ముందుగా సిరికొండ సర్పంచ్ బొడ్డు దత్తు కు రంగులు చల్లి శుభాకాంక్షలు తెలియజేశారు. తరువాత ఉప సర్పంచ్ తోకల రాజు ని కలిసి రంగులు పూసి శుభాకాంక్షలు తెలిపి గ్రామస్తులందరూకలిసి రంగులు పుసి శుభాకాంక్షలు తెలియడం కనిపించింది.ఈ కార్యక్రమం లో ముదిరాజ్ యువత జిల్లా అధ్యక్షులు కంచం లక్ష్మన్, మధుకర్, మోహన్,రాజేశ్వర్, అశోక్, సతీష్, సుదర్శన్, సందీప్,గజానంద్, జెల్ల సతీష్, రవి ఎల్లయ్య, శ్రీనివాస్,తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.






## ఆదివాసి మహిళకు అరుదైన పురస్కారం

## ఆదివాసీ మహిళలను చైతన్యవంతులుగా తీర్చిదిద్దడంలో ఆమె కీలక పాత్ర

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల పరిధిలోని తేగడ జిల్లా పరి షత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా విధులు నిర్వహిస్తున్న తుర్రం. జ్యో తి మహిళా కీర్తి రత్న జాతీయ అవార్డు విజయవాడలోని సర్వోత్తమ గ్రంథాలయంలో మం హిళా దినోత్సవం పురస్కరించుకొని శ్రీ శ్రీ కళావేదిక ఆధ్వర్యంలో వైభవంగా జరిగిన అవార్డుల ప్రధాన కార్యక్రమంలో శ్రీ, శ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర మ్న్ కత్తిమండ ప్రతాప్ చేతుల మీదుగా అవార్డును ఆమె కు అందజేసి కిరీటం పెట్టి శాలువాతో ఘనంగా సత్కరించి మెమెంటో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన వ ాట్లాడుతూ ఆదివాసీ మహిళలను చైతన్యవంతులుగా తీర్చిదిద్దడంలో ఇప్పపువ్వ లడ్డు తయారీ వంటి అనేక సేవా కార్యక్రమాల్లో ఆమె కీలక పాత్ర పోషించిందని, మరో పక్క ఉపాధ్యాయ వృత్తిలోనూ విద్యార్థుల భవిష్యత్తుకై ఆమె కృషి ఎనలేనిద ని ఆమె ఇంకా మరెన్నో అవార్డులను అందుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆయన తె లిపారు. ఈ సందర్భంగా అవార్డును అందుకున్న తుర్రం. జ్యోతి మాట్లాడుతూ వి ద్యారంగం, గిరిజన మహిళ అభివృద్ధి, సేవా రంగంలో ఆమె చేసిన కృషిని గుర్తించి శ్రీ శ్రీ కళావేదిక అవార్డు ఇవ్వడం ఎంతో సంతృప్తిని ఇచ్చిందని అవార్డుకి ఎంపి క చేసిన సీఈ.ఓ కత్తిమండ ప్రతాప్, జాతీయ అధ్యక్షురాలు ఈశ్వరి భూషణం లక ు ఆమె ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.



# ఇంటిపన్ను వసూళ్లకు ప్రత్యేక డ్రైవ్

అలమూరు మండలంలో ఇంటి పన్నుల వసూళ్ల కోసం ప్రత్యేక డ్రైవ్ చేపట్టినట్లు ఎంపీడీవో ఎ.రాజు అన్నారు. మండలంలోని చొప్పెల్ల, మడికిలలో ఇంటిపన్ను వసూళ్లను ఆయన మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఇంటి పన్ను వసూళ్లలో వెనుకబడి ఉన్న గ్రామాల్లో ఆయన క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ సిబ్బందిని సమీక్షించారు. ఇంటిపన్ను వసూళ్లలో అశ్రద్ధ వహించకుండా ఈనెల రెండో వారం నాటికి ఆయా గ్రామాల్లో నూరుశాతం పన్ను వసూళ్లు పూర్తి చేయాలని ఆయన పంచాయతీ కార్యదర్శులకు, సిబ్బందికి ఆదేశించారు. ఆయా గ్రామాల్లో ఇంటిపన్ను వసూళ్ల కోసం కార్యాచరణ ప్రకారం నిర్ణీత గడువులోగా త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. సకాలంలో ఇంటి పన్నులు చెల్లించి సిబ్బందికి సహకరించాలని ఎంపీడీవో రాజు పలువురు నివాసాల యజమానులను ప్రత్యక్షంగా కలుస్తూ కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శిలు బి.వెంకటరత్నం, పి.రాజు, పద్మావతి, గుమస్తా శ్రీనివాస్, కంప్యూటర్ ఆపరేటర్లు సాయి, సతీష్, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# గల్ఫ్ దేశాలపై ఇరాన్ దాడులు నేపథ్యంలో అత్యవసర సమావేశం నిర్వహించిన టీజీ డబ్ల్యూ డబ్ల్యూ సి ఒమాన్ శాఖ

గల్ఫ్ దేశాల్లో నెలకొన్న ప్రస్తుత పరిణామాల తోఇరాన్ దాడుల వలన ఇక్కడ పనిచేస్తున్న తెలంగాణ కార్మికులు,వారి కుటుంబాలు తీవ్ర ఆందోళనకు గురవుతున్న నేపథ్యంలో తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి ( కేజీ డబ్ల్యూ డబ్ల్యూ సి ) ఒమాన్ శాఖ ఆధ్వర్యంలో మంగళవారంఅత్యవసర సమావేశం నిర్వ హిశీచారు .ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, కొంతమంది కార్మికులు తెలియక ప్రస్తుత పరిస్థితులను వీడియోల రూపంలో చిత్రీకరించి సోషల్ మీడియాలో అప్లోడ్ చేయడం గల్ఫ్ దేశాల కఠిన చట్టాల ప్రకారం తీవ్రమైన సమస్యలకు దారితీస్తుందని అన్నారు. అలాంటి చర్యలు వ్యక్తిగత భద్రతకే కాకుండా ఇతర కార్మికుల భద్రతకూ ముప్పు కలిగించే అవకాశముందని పేర్కొన్నారు.కార్మికులంతా ఆయా దేశాల ప్రభుత్వాలు విడుదల చేస్తున్న అధికారిక గైడ్‌లైన్స్‌ను మాత్రమే అనుసరించాలని, అనవసర ప్రయాణాలు పూర్తిగా నివారించాలని, స్థానిక అధికారుల సూచనలు తప్పనిసరిగా పాటించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే విదేశాల్లో పనిచేస్తున్న కార్మికులు తమ కుటుంబ సభ్యులతో ఎప్పటికప్పుడు ఫోన్ ద్వారా మాట్లాడి తమ క్షేమ సమాచారాన్ని తెలియజేయాలని కోరారు. భారతదేశంలోని వారి ఇండ్ల వద్ద కుటుంబ సభ్యులు సమాచారం లేకపోతే మరింత ఆందోళనకు గురవుతారని, అందువల్ల కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండేలా మనం నిరంతరం సమాచారం అందించడం ప్రతి కార్మికుడి బాధ్యత అని స్పష్టం చేశారు. సెలవులపై స్వదేశానికి వెళ్లే కార్మికులు ఫ్లైట్ రద్దు కావడం వల్ల టికెట్ల విషయంలో కొంత ఆందోళన ఉన్నప్పటికీ ఎవరు ఆందోళన చెందవద్దని అన్నారు ఎయిర్ లైన్స్ విమానాల పునరుద్ధరణ ప్రకటన వచ్చినంక మీ టికెట్స్ రీ షెడ్యూల్ విషయంలో ఎయిర్ లైన్స్ తో మాట్లాడి సహకరిస్తామని ఈ సందర్భంగా అన్నారు ఈ సందర్భంగా టీజీ డబ్ల్యూ డబ్ల్యూ సి రాష్ట్ర కార్యదర్శి పాలాజీ శ్రీనివాస్ మాట్లాడుతూ, ఒమాన్ ప్రభుత్వం మరియు సంబంధిత అధికార యంత్రాంగం సోషల్ మీడియా వేదికల ద్వారా విడుదల చేసిన సూచనలు, గైడ్‌లైన్స్‌ను సమగ్రంగా సమీక్షించి, వాటిని ఒమాన్ శాఖ కోఆర్డినేటర్లు,కార్మికులకు ఇప్పటికే తెలియజేసినట్లు తెలిపారు. ప్రతి కార్మికుడు ప్రభుత్వ ఆదేశాలను కచ్చితంగా పాటించాలని ఆయన సూచించారు.. ఒమాన్‌లోని తెలంగాణ కార్మికులు ఎటువంటి అత్యవసర పరిస్థితులు ఎదుర్కొన్నా టీజీ డబ్ల్యూ డబ్ల్యూ సి ఒమాన్ శాఖ సభ్యులను వెంటనే సంప్రదించవచ్చని తెలిపారు. అలాగే మస్కట్‌లోని భారత




రాయబార కార్యాలయం ఏర్పాటు చేసిన హెల్ప్‌లైన్ నంబర్లు: +968 80071234 +968 98292270 కు సంప్రదించి అవసరమైన సహాయం పొందవచ్చని సూచించారు.ఎట్టి పరిస్థితుల్లోనూ ఆందోళన చెందవద్దని, మీ వెంటే డబ్ల్యూ డబ్ల్యూ సి ఉంటుందనిప్రతి కార్మికుడి భద్రత, వారి కుటుంబాల విశ్వాసం తమ బాధ్యత" అని నాయకులు భావోద్వేగభరితంగా భరోసా ఇచ్చారు.ఈ సమావేశంలో డబ్ల్యూ డబ్ల్యూ సి రాష్ట్ర కార్యదర్శి పాలాజీ శ్రీనివాసు, ఒమాన్ శాఖ అధ్యక్షులు జావుడాల సత్తన్న, మస్కట్ కోఆర్డినేటర్లు గోగు దేవరాజు తదితర కోఆర్డినేటర్లు, పలువురు కార్మికులు పాల్గొన్నారు.


# వనపర్తి కీర్తి కిరీటంలో మరో కలికితురాయి

**విద్యాపర్తిగా పేరుందిన వనపర్తి ఒడికి చేరిన కేంద్రీయ విద్యాలయం**

**2026-27 విద్యా సంవత్సరం నుంచి ప్రారంభం కానున్న విద్యా బోధనవై**

**టి సి లో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్**

క్యాంపు నెంబర్: 39810 ఫ్రీ. చీూ : 11072-6 (TELA) 2025`admn.I/2274`94 ప్రకారం అనుమతులు జారీ చేసిన ప్రభుత్వంభారత ప్రధాని నరేంద్ర మోడీ క ి యూనియన్ మినిస్టర్ ఆఫ్ ఎడ్యుకేషన్ కి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి,ఎ ాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లురవి కి వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సుం ర్భి కి కృతజ్ఞతలు తెలియజేసిన బిలివనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి విద్యాప ర్తిగా పేరొందిన వనపర్తి కీర్తి కిరీటంల్లో కేంద్రీయ విద్యాలయం మరో కలిగితురాయిగా మాం ర్తుంది వనపర్తి శాసనసభ్యు తూడి మేఘారెడ్డి నాగర్ కర్నూల్ పార్లమెంట్ స భ్యులు డాక్టర్ మల్లురవి అభ్యర్థన మేరకు స్పందించిన కేంద్రీయ విద్యాలయ సంఘటన్ 03.10. 2025 రోజున వనపర్తిలో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుకు క్యాబినెట్లో ఆమోదం తెలిపింది ఈ క్రమంలో నేడు అనగా 03.03.2026 ఈ రోజున వనపర్తి జిల్లా కేంద్రంలోని నాగవరం శివ ారులో గల (యూత్ ట్రైనింగ్ సెంటర్) వై టి సి లో కేంద్రీయ విద్యాలయ నిర వ్వహణకు పూర్తిస్థాయిలో అనుమతులు జారీ చేసింది దీంతో 2026-27 విద్యా సంవత్సర ం నుండి వై టి సి లో విద్యాబోధన కొనసాగనుంది ఈ కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుతో నిరుపేద



केंद्रीय विद्यालय संगठन
शिक्षा मंत्रालय, भारत सरकार के अधीन स्वायत संस्थान
KENDRIYA VIDYALAYA SANGATHAN
Under Ministry of Education, Govt. of India
मुख्यालय, नई दिल्ली /Head quarters, New Delhi
Website: www.kvsangathan.nic.in
Email: addl.com.admn@kvs.gov.in, Tel: 011- 26855532
18, संस्थागत क्षेत्र, शहीद जीत सिंह मार्ग, नई दिल्ली/18, Institutional Area, Shaheed Jeet Singh Marg, New Delhi

Comp No.: 30810
F.No.11072-6(TELA)/2025-Admn.I/2274-94 दिनांक:03.03.2026

**OFFICE ORDER**

Kendriya Vidyalaya Sangathan vide office-order dated 03.10.2025, conveyed the approval of Government of India, for establishing 57 new Kendriya Vidyalayas under Civil/Defence Sector with the stipulation that the sponsoring authority concerned is required to transfer the identified demarcated land and also to give possession of the temporary accommodation to KVS prior to opening of the new Kendriya Vidyalaya. **Kendriya Vidyalaya Nagavaram Shivar, Distt. Wanaparthy, Telangana in Parliamentary Constituency- Nagarkurnool** is one of the 57 new Kendriya Vidyalayas sanctioned in October 2025.


Since the land in the matter of this Kendriya Vidyalaya has been transferred by the Sponsoring Authority in favour of Kendriya Vidyalaya Sangathan and temporary accommodation has been found suitable, sanction is hereby conveyed to start a new Kendriya Vidyalaya under Civil Sector with effect from the session 2026-27 at the following location:

| S. No. | Name of Kendriya Vidyalaya | Kendriya Vidyalaya will be made functional during Academic Year 2026-27 at: |
|---|---|---|
| 1. | Kendriya Vidyalaya, Nagavaram Shivar, Distt. Wanaparthy, Telangana | Government Youth Training Center (YTC) Building, Rajapeta Village, Mandal & Distt. Wanaparthy, Telangana-509381 |

The above Vidyalaya will start functioning from Balvatika I to III, class I to V (single section in each class) and thereafter will grow consequently based on feasibility as per approval.

The admission process may be completed according to the schedule of admission prescribed for the academic year 2026-27 after completion of all pending formalities of taking over of land and temporary accommodation.

(Deepesh Gehlot)
Additional Commissioner (Admn.)



విద్యార్థులకు నాణ్యవంతమైన విద్య బోధన అందుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు దినదినాభివృద్ధి చెందుతున్న వనపర్తి నియోజకవర్గం నియోజకవర్గం విద్యాపరంగా క్రీడలపరంగా రాష్ట్ర స్థాయిలోనే గుర్తింపు పొందేలా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో పని చేస్తున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు

# రంగుల హరివిల్లుగా మారిన చండూరు

## ఆనందోత్సాహాలతో మునిగిన ప్రజలు

రంగుల పండుగగా ప్రసిద్ధి చెందిన హోలీ పండుగను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. నల్గొండ జిల్లా చండూరు మున్సిపాలిటీ తోపాటు మండలంలోని అన్ని గ్రామాలలో ఉదయం నుంచే చిన్నారులు,యువత రంగుల చల్లుకుంటూ ఆనందోత్సాహాలతో మునిగిపోయారు.కాలనీలు, గ్రామాలు,పట్టణాల్లో రంగుల హరివిల్లులా సందడి కనిపించింది. స్నేహితులు,బంధువులు పరస్పరం రంగులు పూసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. హోలికా దహనం నిర్వహించి చెడు మీద మంచి గెలిచిందనే సందేశాన్ని గుర్తుచేశారు. హోలీ పండుగ సౌభ్రాతృత్వం, ఆనందం, ఐక్యతకు ప్రతీకగా నిలుస్తూ సమాజంలో స్నేహబంధాలను మరింత బలపరిచిందినీ చెప్పవచ్చు. హోలీ సంబరాలలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు,కౌన్సిలర్ కోడి సుష్మ వెంకన్న,చండూరు మాజీ ఎంపీపీ తోకల వెంకన్న, పందుల సత్యం,భీమనపల్లి శేఖర్,మెగుదాల దశరథ, గన్నవరం నాగరాజు, అనపర్తి యాదగిరి,దోటి కిరణ్ తోపాటు పుర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.




# మృతి చెందిన ఆవనగంటి గోపాల్ కుటుంబానికి అండగా ఉంటాం

**బీఆర్ఎస్ జిల్లా నాయకులు ఎడ్ల మహేందర్ రెడ్డి**



యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలంలోని వెల్లంకి గ్రామంలో ఆవనగంటి గోపాల్ అనారోగ్యంతో మరణించారు.విషయం తెలుసుకున్న జిల్లా బిఆర్ఎస్ నాయకుడు ఎడ్ల మహేందర్ రెడ్డి మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం 10,000 రూపాయలు మరియు గ్రామ సర్పంచ్ ఈడెం రాధా శ్రీనివాస్ 5000 రూపాయలు అవనిగంటి గోపాల్ కుమారుడైన ఆమనగంటి మహేష్ (గ్రామపంచాయతీ సిబ్బంది) కు ఆర్థిక సాయం అందజేసి గోపాల్ మృతదేహానికి నివాళలు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఎడ్ల మహేందర్ రెడ్డి మాట్లాడుతూ గోపాల్ మరణించడం చాలా బాధాకరమని, ఆవనగంటి మహేష్ కుటుంబానికి అన్ని విధాలుగా అండదండగా ఉంటారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మిర్యాల రాజకుమార్, బిఆర్ఎస్ నాయకులు ఎడ్ల నరేందర్ రెడ్డి,వార్డు సభ్యులు సండ్ల లింగయ్య ,పాశం సతీష్ రెడ్డి ,జింక శేఖర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# జరిమానాలు వేసి డబ్బులు వసూలు చేస్తే సరిపోదు

## పాకిస్థాన్ క్రికెట్ బోర్డుపై షాహిద్ అఫ్రిది నిప్పులు

20 వరల్డ్ కప్ 2026లో పాకిస్థాన్ జట్టు ప్రస్థానం అత్యంత దారుణంగా ముగిసింది. కనీసం సెమీఫైనల్ చేరుతుందనుకున్న ఆ జట్టు సూపర్ 8 దశలోనే ఇంటిముఖం పట్టడంతో ఆ దేశంలో ఆగ్రహజ్వాలలు వెల్లువెత్తుతున్నాయి. ఈ వైఫల్యానికి బాధ్యులను చేస్తూ పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ఆటగాళ్లపై కఠిన చర్యలకు దిగినట్లు సమాచారం. జట్టులోని ప్రతి ఆటగాడికి రూ.50 లక్షల జరిమానా విధించాలని పీసీబీ నిర్ణయించినట్లు వార్తలు వస్తున్నాయి. బోర్డు నుంచి ఇంకా అధికారిక ప్రకటన రానప్పటికీ, ఈ వార్త పాక్ క్రికెట్ వర్గాల్లో పెను దుమారాన్ని రేపుతోంది. ఈ కఠిన నిర్ణయానికి ప్రధాన కారణం భారత్ చేతిలో ఎదురైన ఘోర పరాజయమేనని తెలుస్తోంది. గ్రూప్ దశలో అమెరికా, నెదర్లాండ్స్, నమీబియా వంటి చిన్న జట్లపై గెలిచినప్పటికీ, టీమిండియా చేతిలో ఓడిపోవడం పాక్ బోర్డుకు మింగుడుపడలేదు. ఇక సూపర్ 8లో న్యూజిలాండ్‌తో మ్యాచ్ వర్షం వల్ల రద్దు కావడం, ఇంగ్లాండ్‌తో ఓటమి, శ్రీలంకపై నామమాత్రపు విజయం సాధించడంతో పాకిస్థాన్ సెమీస్ రేసు నుంచి తప్పుకోవాల్సి వచ్చింది. సల్మాన్ అలీ ఆగా సారథ్యంలో బరిలోకి దిగిన పాక్ జట్టు ఏ దశలోనూ పటిష్టమైన జట్టుగా కనిపించకపోవడం అభిమానులను తీవ్రంగా నిరాశపరిచింది. పీసీబీ తీసుకున్న జరిమానా నిర్ణయంపై పాక్ మాజీ దిగ్గజం షాహిద్ అఫ్రిది నిప్పులు చెరిగారు. జరిమానాలు వేయడం వల్ల ఆట మెరుగుపడదని, ఇది చాలా సంకుచితమైన ఆలోచన అని ఆయన మండిపడ్డారు. కేవలం డబ్బులు వసూలు చేస్తే సరిపోదని, అసలు సమస్య క్రికెట్ వ్యవస్థలో ఉందని అఫ్రిది విమర్శించారు. వరుసగా విఫలమవుతున్న ఆటగాళ్లను జట్టు నుంచి తప్పించి, వారిని మళ్ళీ డొమెస్టిక్ క్రికెట్ ఆడి ఫామ్ నిరూపించుకోమని చెప్పాలని ఆయన సూచించారు. జట్టులో కొత్త రక్తాన్ని నింపాల్సిన సమయం వచ్చిందని, జరిమానాలు వేయడం వల్ల ఆటగాళ్లలో భయం పెరుగుతుందే తప్ప టాలెంట్ బయటకు రాదని అఫ్రిది ఘాటుగా స్పందించారు. సోషల్ మీడియాలో కూడా ఈ విషయంపై పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. కొందరు బోర్డు నిర్ణయాన్ని సమర్థిస్తుంటే, మరికొందరు మాత్రం అఫ్రిది మాటల్లో నిజముందని అభిప్రాయపడుతున్నారు. ఆటగాళ్ల జీతాల నుంచి కోత విధించడం కంటే, మేనేజ్మెంట్ లో మార్పులు చేయాలని ఫ్యాన్స్ డిమాండ్ చేస్తున్నారు. మొత్తానికి టీ20 వరల్డ్ కప్ ఓటమి పాకిస్థాన్ క్రికెట్‌ను కోలుకోలేని దెబ్బ తీసింది. మరి రాబోయే రోజుల్లో బోర్డు ఎలాంటి ప్రక్షాళన చేపడుతుందో చూడాలి.

# అత్యంత విజయవంతమైన కెప్టెన్‌గా సూర్యకుమార్ యాదవ్

భారత టీ20 క్రికెట్‌లో సరికొత్త అధ్యాయం మొదలైంది. ఇండియా స్టార్ బ్యాటర్ సూర్యకుమార్ యాదవ్ ఇప్పుడు భారత్ తరపున అత్యంత విజయవంతమైన టీ20 ఇంటర్నేషనల్ కెప్టెన్‌గా అవతరించాడు. మ్యాచ్ గెలుపు శాతం ( విషయంలో సూర్య మాజీ కెప్టెన్ రోహిత్ శర్మను అధిగమించాడు. మార్చి 1, 2026 నాటి గణాంకాల ప్రకారం, సూర్యకుమార్ యాదవ్ 50 టీ20× మ్యాచ్‌లకు కెప్టెన్సీ వహించి 40 మ్యాచ్‌ల్లో విజయం సాధించాడు. సూర్య గెలుపు శాతం 81.25%. కనీసం 50 మ్యాచ్‌లకు కెప్టెన్సీ చేసిన ఏ భారత కెప్టెన్ కంటే కూడా ఇది అత్యుత్తమం. మరోవైపు మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ 62 మ్యాచ్‌ల్లో 50 విజయాలు నమోదు చేయగా, గెలుపు శాతం 79.83 గా ఉంది. సూర్యకుమార్ యాదవ్ నాయకత్వంలో భారత్ తన మొదటి 46 మ్యాచ్‌ల్లో 37 విజయాలు నమోదు చేసింది. సూర్య ఆలోచనా విధానం, వ్యూహాలతో పాటు రోహిత్ సెట్ చేసిన టీమ్ జట్టుకు కొత్త గుర్తింపును ఇచ్చాయి. ప్రస్తుతం ఇండియాను 2026 టీ20 వరల్డ్ కప్ సెమీఫైనల్ వరకు తీసుకెళ్లాడు. గ్రూప్ స్టేజ్, సూపర్-8లో జట్టు ప్రదర్శన అభిమానులను ఆకట్టుకుంది. ఇతర కెప్టెన్ల విషయానికి వస్తే, విరాట్ కోహ్లీ 50 మ్యాచ్‌ల్లో సుమారు 64 శాతం విజయాలు సాధించారు. ఎంఎస్ ధోనీ సారథ్యంలో భారత్ 72 మ్యాచ్‌లు ఆడగా, అందులో గెలుపు శాతం 59.28 గా నమోదైంది. సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్సీలో భారత జట్టు ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, సౌత్ ఆఫ్రికా వంటి పటిష్ట జట్లపై సిరీస్ విజయాలను అందుకుంది. అంతేకాకుండా టీ20 ఫార్మాట్లో జరిగిన 2025 ఆసియా కప్ టైటిల్‌ను కూడా భారత్ సూర్య నేతృత్వంలోనే కైవసం చేసుకుంది. 50 మ్యాచ్‌ల్లో 40 విజయాలు నమోదు చేయడం ద్వారా అఫ్గానిస్తాన్ మాజీ కెప్టెన్ అస్గర్ అఫ్గాన్ రికార్డును కూడా సూర్యకుమార్ సమం చేశాడు. మొత్తం విజయాల సంఖ్య పరంగా రోహిత్ శర్మ ఇప్పటికీ ముందే ఉన్నారు. ఆయన టీ20×లలో భారత్‌కు 50 విజయాలను అందించాడు. 2024 టీ20 వరల్డ్ కప్ టైటిల్‌ను కూడా భారత్ కు అందించిన కెప్టెన్‌గా ధోనీ తరువాత రోహిత్ నిలిచాడు. ఆ తర్వాత ఆయన ఈ ఫార్మాట్ నుండి రిటైర్మెంట్ ప్రకటించాడు. విరాట్ కోహ్లీ, రవీంద్ర జడేజా సైతం టీ20 వరల్డ్ కప్ విజయం తరువాత ఫార్మాట్ కు రిటైర్మెంట్ ప్రకటించారు. అయితే గెలుపు శాతం పరంగా చూస్తే భారత్ తరపున సూర్యకుమార్ యాదవ్ అందరి కంటే ముందున్నాడు. మార్చి 5న ముంబైలోని వాంఖడే స్టేడియంలో భారత్, ఇంగ్లాంట్ జట్లు తలపడనున్నాయి. ఈ మ్యాచ్ లో నెగ్గిన జట్టు టీ20 వరల్డ్ కప్ ఫైనల్‌కు దూసుకెళ్తుంది. కోల్‌కతాలో మార్చి 4న జరిగే మరో సెమీఫైనల్లో నెగ్గిన జట్టు తొలి ఫైనలిస్ట్ అవుతుంది. ఇప్పటివరకూ న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా జట్లు టీ20 వరల్డ్ కప్ సాధించలేదు.







# బీస్ట్ మోడ్‌తో హీట్ పెంచిన ధోని..

పీఎల్ 2026కు ముందు చెన్నై సూపర్ కింగ్స్ శిబిరం ఉత్సాహంగా ప్రారంభమైంది. మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ, ప్రస్తుత కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ నెట్స్‌లో తుఫాన్ బ్యాటింగ్ చేస్తూ ప్రత్యర్థి బౌలర్లకు హెచ్చరికలు జారీ చేసినట్టున్నారు. ఆదివారం చెన్నైలో జరిగిన తొలి ప్రాక్టీస్ సెషన్‌తో ఐపీఎల్ 2026 సన్నాహాలు మొదలయ్యాయి. ఐదు సార్లు ఛాంపియన్ అయిన సీఎస్‌కే, ఫ్రాంచైజీ హై-పర్ఫార్మెన్స్ సెంటర్‌లో క్యాంప్ ప్రారంభించింది. ఈ శిక్షణ శిబిరంలో అయుష్ మ్హాత్రే, ముకేష్ చౌదరి, రాహుల్ చహర్, ఉర్విల్ పటేల్, రామకృష్ణ ఘోష్, సర్ఫరాజ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు. ఫ్రాంచైజీ విడుదల చేసిన వీడియోల్లో ధోనీ, గైక్వాడ్ పక్కపక్కనే నెట్స్‌లో బ్యాటింగ్ చేస్తూ కనిపించారు. ధోనీ తన ప్రత్యేక స్టైల్లో భారీ షాట్లు ఆడగా, గైక్వాడ్ సాఫీ ఫుట్‌వర్క్‌తో మంచి లయలో కనిపించాడు. కొత్తగా జట్టులో చేరిన ప్రశాంత్ వీర్, కార్తిక్ శర్మ కూడా డ్రిల్స్‌లో పాల్గొన్నారు. ట్రైనింగ్ వీడియోలో సర్ఫరాజ్ ఖాన్ ధోనీ బ్యాటింగ్‌ను దగ్గరగా గమనించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రస్తుతం క్యాంప్‌లో భారత దేశీయ ఆటగాళ్లే ఉన్నారు. జాతీయ జట్టులో ఉన్న ఆటగాళ్లు తర్వాత చేరనున్నారు. టీ20 వరల్డ్ కప్‌లో పాల్గొంటున్న సంజూ శాంసన్, శివమ్ దూబే టోర్నమెంట్ మార్చి 7న ముగిసిన తర్వాత జట్టులో చేరే అవకాశముంది. రంజీ ట్రోఫీ ఫైనల్ ముగించుకుని వస్తున్న శ్రేయాస్ గోపాల్ కూడా తరువాత క్యాంప్‌లో పాల్గొంటారు. మధ్యప్రాచ్యంలో కొనసాగుతున్న ఉద్రిక్త పరిస్థితుల కారణంగా అంతర్జాతీయ ఆటగాళ్ల ప్రయాణ షెడ్యూల్‌పై స్పష్టత లేదు. ఐపీఎల్ 2026 పూర్తి ఫిక్స్చర్ జాబితాపై కూడా అధికారిక ప్రకటన కోసం వేచి చూడాల్సి ఉంది. అయితే టీ20 వరల్డ్ కప్‌లో పాల్గొంటున్న అంతర్జాతీయ ఆటగాళ్లు తమ జట్ల క్యాంపెయిన్ ముగిసిన వెంటనే సీఎస్‌కే క్యాంప్‌లో చేరనున్నారు. ఐపీఎల్ 2026 ప్రారంభానికి ముందే ధోనీ-గైక్వాడ్ ఫామ్‌లో కనిపించడం సీఎస్‌కే అభిమానులకు పెద్ద ఊరటనిచ్చే వార్తగా మారింది..........

# పాకిస్థాన్ జట్టు నిష్క్రమించిన తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం





టీ20 ప్రపంచ కప్ 2026 నుంచి పాకిస్థాన్ జట్టు నిష్క్రమించిన తీరుపై ఆ దేశ మాజీ క్రికెటర్లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా పాక్ మాజీ వికెట్ కీపర్, బ్యాటర్ రషీద్ లతీఫ్ చేసిన కామెంట్స్ ఇప్పుడు పాక్ క్రికెట్ వర్గాల్లో పెను దుమారం రేపుతున్నాయి. పాకిస్థాన్ జట్టు ఓటమికి ప్రధాన కారణం కెప్టెన్ సల్మాన్ అలీ ఆఘాకు క్రీడపై అవగాహన లేకపోవడమేనని రషీద్ లతీఫ్ మండిపడ్డారు. 'హర్నా మనా హై' అనే టీవీ షోలో మాట్లాడుతూ ఆయన ఓ సంచలన కామెంట్ చేశారు. "ఒకవేళ ఈ కెప్టెన్‌కు వసీం అక్రమ్, వకార్ యూనిస్, షోయబ్ అక్తర్ వంటి దిగ్గజ బౌలర్లను ఇచ్చినా సరే, అతను మ్యాచ్‌ను ఓడించేస్తాడు" అని ఎద్దేవా చేశారు. జట్టులో నాణ్యమైన బౌలర్లు ఉన్నప్పటికీ.. వారిని సరైన సమయంలో ఉపయోగించుకోలేకపోవడమే పాక్ కొంపముంచిందని ఆయన అభిప్రాయపడ్డారు.శ్రీలంకతో జరిగిన కీలక మ్యాచ్‌లో పాకిస్థాన్ 212 పరుగుల భారీ స్కోరు సాధించినప్పటికీ.. సెమీస్‌కు వెళ్లాలంటే లంకను 147 పరుగుల లోపే కట్టడి చేయాల్సిన సమీకరణం ఉంది. అయితే బౌలింగ్ మార్పుల్లో కెప్టెన్ చేసిన తప్పిదాల వల్ల లంక ఏకంగా 207 పరుగులు చేసింది. డెత్ ఓవర్ల కోసం కీలక బౌలర్ నసీమ్ షా ఓవర్లను దాచి ఉంచకపోవడం, వికెట్లు తీయగల అబ్రార్ అహ్మద్‌ను ఆలస్యంగా బౌలింగ్‌కు తీసుకురావడం వంటి నిర్ణయాలు జట్టును దెబ్బతీశాయని లతీఫ్ వేలెత్తి చూపారు. ముఖ్యంగా షాదాబ్ ఖాన్‌ను 15వ ఓవర్లో బౌలింగ్‌కు పిలవడం కెప్టెన్ అజ్ఞానానికి నిదర్శనమని ఆయన దుయ్యబట్టారు.జట్టు వైఫల్యానికి కేవలం కెప్టెన్ మాత్రమే కాకుండా.. హెడ్ కోచ్ మైక్ హెసన్, సపోర్ట్ స్టాఫ్ కూడా సమాన బాధ్యత వహించాలని రషీద్ లతీఫ్ డిమాండ్ చేశారు. బ్యాటింగ్ ఆర్డర్‌ను ఇష్టానుసారంగా మారుస్తూ ఆటగాళ్లలో స్థిరత్వం లేకుండా చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. "నఫాయ్, షాదాబ్ వంటి వారిని ఏ స్థానంలో పంపాలో తెలియని అయోమయంలో మేనేజ్‌మెంట్ ఉంది. ఈ అనవసర ప్రయోగాల వల్లే పాకిస్థాన్ వరుస పరాజయాలను ఎదుర్కొంటోంది" అని లతీఫ్ విశ్లేషించారు.శ్రీలంకపై నెగ్గినప్పటికీ.. నెట్ రన్ రేట్ కారణంగా న్యూజిలాండ్‌ను అధిగమించలేక పాకిస్థాన్ టోర్నీ నుంచి నిష్క్రమించింది. ఈ పరాజయం నేపథ్యంలో పాక్ క్రికెట్ బోర్డు నాయకత్వ బాధ్యతలు, కోచింగ్ సిబ్బందిపై కఠిన నిర్ణయాలు తీసుకోవాలని మాజీలు డిమాండ్ చేస్తున్నారు. జట్టును గాడిలో పెట్టాలంటే సమూల మార్పులు అవసరమని రషీద్ లతీఫ్ తన విశ్లేషణను ముగించారు.



# అభిషేక్ శర్మ టెక్నిక్‌లో లోపాలు ఉన్నాయి టీమిండియా మాజీ ఆల్‌రౌండర్ ఇర్ఫాన్ పఠాన్

టీ20 ప్రపంచకప్ 2026 తుది దశకు చేరుకుంది. సెమీ ఫైనల్‌లో పటిష్టమైన ఇంగ్లండ్ జట్టుతో తలపడనున్న తరుణంలో టీమిండియా మాజీ ఆల్‌రౌండర్ ఇర్ఫాన్ పఠాన్ భారత జట్టును అప్రమత్తం చేశారు. టోర్నీ పొడుగునా భారత్ అద్భుతంగా ఆడినప్పటికీ.. సెమీస్ వంటి నాకౌట్ మ్యాచ్‌ల్లో చిన్న పొరపాట్లు కూడా భారీ మూల్యాన్ని చెల్లించాల్సి ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా యువ ఓపెనర్ అభిషేక్ శర్మ టెక్నిక్, కీలక ఆటగాడు సూర్యకుమార్ యాదవ్ బ్యాటింగ్ సరళిపై ఇర్ఫాన్ పఠాన్ లోతైన విశ్లేషణ చేశారు.వెస్టిండీస్‌తో జరిగిన సూపర్-8 మ్యాచ్‌లో అభిషేక్ శర్మ కేవలం 10 పరుగులకే వెనుదిరగడం పట్ల ఇర్ఫాన్ పఠాన్ ఆందోళన వ్యక్తం చేశారు. అభిషేక్ శర్మ బ్యాటింగ్ స్టైల్లో ఓ కీలక లోపాన్ని గమనించినట్లు ఆయన వెల్లడించారు. షాట్ ఆడే సమయంలో అభిషేక్ శర్మ తన వెనుక మోకాలిని ఎక్కువగా వంచుతున్నాడని.. దీనివల్ల అతని శరీర సమతుల్యత దెబ్బతిని వెనక్కి పడిపోతున్నాడని ఇర్ఫాన్ పఠాన్ వివరించారు. నాణ్యమైన బౌలింగ్‌ను ఎదుర్కోవాలంటే బ్యాటర్ బరువు ముందు కాలిపై ఉండాలని.. అప్పుడే షాట్‌లో పవర్, కంట్రోల్ ఉంటుందని ఆయన సూచించారు. జింబాబ్వేపై హాఫ్ సెంచరీ చేసిన తర్వాత అభిషేక్ ఫామ్ కాస్త తగ్గడం సెమీస్‌కు ముందు ఆలోచించాల్సిన విషయమేనని పేర్కొన్నారు.ప్రస్తుతం టీమిండియా తరపున ఈ టోర్నీలో 231 పరుగులతో టాప్ స్కోరర్‌గా ఉన్న సూర్యకుమార్ యాదవ్‌కు కూడా ఇర్ఫాన్ పఠాన్ ఓ కీలక సలహా ఇచ్చారు. సూర్య ఆరంభంలో అద్భుతమైన షాట్లు ఆడుతున్నప్పటికీ.. వాటిని భారీ స్కోర్లుగా మార్చడంలో ఈ మధ్య విఫలమవుతున్నాడని పఠాన్ గుర్తు చేశారు. అమెరికాపై 84 పరుగుల వీరోచిత ఇన్నింగ్స్ తర్వాత సూర్య మళ్లీ ఆ స్థాయిలో మెరవలేదు. ఇంగ్లండ్ వంటి మేటి జట్లతో ఆడేటప్పుడు సూర్య క్రీజులో ఎక్కువ సమయం గడపడం జట్టుకు ఎంతో అవసరమని.. అతను కేవలం మెరుపులు మెరిపించడమే కాకుండా ఇన్నింగ్స్‌ను ఆఖరి వరకు నడిపించాలని పఠాన్ కోరారు.వెస్టిండీస్‌తో జరిగిన కీలక మ్యాచ్‌లో భారత్ విజయం సాధించిన తీరును పఠాన్ ప్రశంసించారు. వెస్టిండీస్ బ్యాటర్లు 195 పరుగుల భారీ లక్ష్యాన్ని నిర్దేశించినా.. భారత్ వెనక్కు తగ్గలేదు. ఆరంభంలో ఓపెనర్లు నిరాశపరిచినప్పటికీ, సంజూ శాంసన్ తన అసాధారణ పోరాటంతో (97 నాటౌట్) మ్యాచ్‌ను మలుపు తిప్పాడు. అతనికి తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా అండగా నిలిచారు. ఈ విజయం జట్టులో ఆత్మవిశ్వాసాన్ని నింపినప్పటికీ.. సెమీస్‌లో ఇంగ్లండ్ బౌలింగ్‌ను ఎదుర్కోవాలంటే టాపార్డర్ నుంచి బలమైన పునాది అవసరమని ఇర్ఫాన్ పఠాన్ తేల్చి చెప్పాడు.ఈ గురువారం ముంబైలోని వాంఖడే స్టేడియంలో భారత్, ఇంగ్లండ్ జట్లు సెమీఫైనల్‌లో తలపడనున్నాయి. వాంఖడే పిచ్ సాధారణంగా బ్యాటింగ్‌కు అనుకూలిస్తుంది, కాబట్టి ఇక్కడ భారీ స్కోర్లు నమోదయ్యే అవకాశం ఉంది.

# 5న వృషకర్మ గ్లింప్స్ విడుదల




అక్కినేని నాగచైతన్య హీరోగా, మీనాక్షి చౌదరి హీరోయిన్‌గా రూపుదిద్దుకుంటున్న భారీ బడ్జెట్ అడ్వెంచర్ థ్రిల్లర్ 'వృషకర్మ'. 'విరూపాక్ష' వంటి సెన్సేషనల్ హిట్ తర్వాత దర్శకుడు కార్తీక్ వర్మ దండు తెరకెక్కిస్తున్న సినిమా కావడంతో దీనిపై టాలీవుడ్‌లో భారీ అంచనాలు నెలకొన్నాయి. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన పవర్‌ఫుల్ గ్లింప్స్‌ను విడుదల చేసేందుకు చిత్ర యూనిట్ సిద్ధమైంది. ఈ గ్లింప్స్ లాంచ్ ఈవెంట్‌ను అత్యంత గ్రాండ్‌గా నిర్వహించేందుకు మేకర్స్ ఒక ఆసక్తికరమైన వేదికను ఎంచుకున్నారు. ఈ నెల 5న విడుదల కానున్న 'వృషకర్మ' గ్లింప్స్‌ను హైదరాబాద్‌లోని ప్రసాద్స్ పి సి ఎక్స్ స్క్రీన్‌పై ప్రదర్శించనున్నారు.గురువారం ఉదయం 10 గంటలకు ఈ కార్యక్రమం జరగనుంది. కేవలం మీడియా ప్రతినిధులు మాత్రమే కాకుండా, పెద్ద సంఖ్యలో అక్కినేని అభిమానులు కూడా ఈ ఈవెంట్‌కు హాజరుకానున్నారు. భారీ స్కేల్‌తో, హై టెక్నికల్ వాల్యూస్‌తో నిర్మిస్తున్న ఈ సినిమాకు 'కాంతార' ఫేమ్ అజనీష్ లోకనాథ్ సంగీతం అందిస్తున్నారు. సీనియర్ నిర్మాత బి.వి.ఎస్.ఎన్ ప్రసాద్ ఈ చిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఈ గ్లింప్స్ చైతు కెరీర్‌లోనే ఒక కొత్త మైలురాయిగా నిలుస్తుందని ఫ్యాన్స్ ఆశిస్తున్నారు.



# అల్లూ వారింట పెళ్లి బాజాలు

## ఘనంగా శిరీష్ ప్రీవెడ్డింగ్ రిసెప్షన్

అల్లూ వారింట పెళ్లి బాజాలు మోగుతున్నాయి. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ సోదరుడు అల్లు శిరీష్ త్వరలో పెళ్లి పీటలెక్కబోతున్నారు. తన ప్రేయసి నయనికా రెడ్డితో ఈ నెల 6న శిరీష్ వివాహం ఘనంగా జరగనుంది. ఈ సందర్భంగా అల్లూ కుటుంబం హైదరాబాద్‌లోని అల్లూ స్టూడియోస్‌లో భారీ స్థాయిలో ప్రీ-వెడ్డింగ్ రిసెప్షన్‌ను నిర్వహించింది. ఈ వేడుకకు సినీ, రాజకీయ రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు హాజరై కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఇండస్ట్రీ నుంచి నందమూరి బాలకృష్ణ, అక్కినేని నాగార్జున, రామ్ చరణ్, మోహన్ బాబు, నాని, నాగచైతన్య, గోపీచంద్, బ్రహ్మానందం, రాజేంద్ర ప్రసాద్ హాజరయ్యారు. దర్శకుల్లో కె. రాఘవేంద్రరావు, అట్లీ, వి.వి. వినాయక్ పాల్గొన్నారు. ప్రముఖ నిర్మాత అశ్వనీ దత్ కూడా ఈ వేడుకలో కనిపించారు. రాజకీయ వర్గాల నుంచి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి, ఏపీ ఉప సభాపతి రఘురాకృష్ణరాజు, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తదితరులు హాజరయ్యారు. అయితే ఈ కార్యక్రమంలో మలయాళ నటుడు, దర్శకుడు బాసిల్ జోసెఫ్ పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా మారింది. టొవినో థామస్ హీరోగా తెరకెక్కించిన సూపర్ హీరో చిత్రం మిన్నల్ మురళితో జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన బాసిల్ జోసెఫ్ ఈ వేడుకలో కనిపించడంతో ఇండస్ట్రీ వర్గాల్లో చర్చలు మొదలయ్యాయి. ఇటీవల అల్లు అర్జున్ హీరోగా బాసిల్ జోసెఫ్ ఓ సూపర్ హీరో కథను తెరకెక్కించబోతున్నారన్న వార్తలు వినిపించిన విషయం తెలిసిందే. 'శక్తిమాన్' పేరుతో భారీ పాన్ ఇండియా ప్రాజెక్ట్ సిద్ధమవుతోందని ప్రచారం జరిగింది.

అయితే ఆ వార్తల్లో నిజం లేదని బాసిల్ గతంలో స్పష్టం చేశారు. అయినప్పటికీ శిరీష్ ప్రీ-వెడ్డింగ్ వేడుకలో బన్నీ స్వయంగా బాసిల్‌ను అందరికీ పరిచయం చేయడం మళ్లీ ఆ ప్రాజెక్ట్‌పై ఊహాగానాలకు తెరలేపింది. ఇండస్ట్రీ ఇన్‌సైడ్ టాక్ ప్రకారం, బన్నీ?బాసిల్ జోసెఫ్ కాంబినేషన్‌లో ప్రాజెక్ట్‌కు సంబంధించిన చర్చలు మళ్లీ ప్రారంభమైనట్లు తెలుస్తోంది. త్వరలోనే అధికారిక ప్రకటన వచ్చే అవకాశముందన్న వార్తలు వినిపిస్తు న్నాయి. ప్రస్తుతం అల్లు అర్జున్ రెండు భారీ ప్రాజెక్ట్‌లతో బిజీగా ఉన్నారు. ఒకటి అట్లీ దర్శకత్వంలో రూపొందుతున్న సూపర్ హీరో పాన్ వరల్డ్ చిత్రం కాగా, మరొకటి లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో రూపొందుతున్న యాక్షన్ ఎంట్టంల్గ÷నర్. ముఖ్యంగా అట్లీతో చేస్తున్న పాన్ వరల్డ్ ప్రాజెక్ట్ షూటింగ్ శరవేగంగా సాగుతోంది.

# థియేటర్లలో ఈ వారం పలు కొత్త సినిమాలు

ఈ వారం థియేటర్లలో పలు సినిమాలు విడుదలవుతున్నాయి. శ్రీవిష్ణు కథానాయకుడిగా నటించిన క్రైమ్ థ్రిల్లర్ 'మృత్యుంజయ్'. శ్రీ హుసేన్ షా కిరణ్ దర్శకుడు. రెబా మోనికా జాన్ కీలక పాత్ర పోషించింది. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ మూవీ మార్చి 6న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఉత్కంఠ రేకెత్తించే కథ, కథనాలతో ఈ మూవీని తీర్చిదిద్దినట్లు ప్రచార చిత్రాలు చూస్తే అర్థమవుతోంది. పాటలు, వినోదం లేకుండా సాగే అచ్చమైన క్రైమ్ థ్రిల్లర్‌గా రూపొందించినట్లు చిత్ర బృందం తెలిపింది.ఇకపోతే 'ఈ చిత్రం నవ్విస్తుంది, భయపెడుతుంది. చివరివరకూ ఉత్కంఠభరితంగా సాగుతుంది' అంటున్నారు శివాజీ. ఆయన కీలక పాత్రలో ఈటీవీ విన్ ఒరిజినల్ మూవీగా రూపొందిన చిత్రం 'సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని'. లయ కథానాయిక. ఈ మూవీలో అలీ, ధనరాజ్, రోహన్, బబ్లూ, చిత్రం శ్రీను, కమల్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. తొలుత ఈ మూవీని నేరుగా ఈటీవీ విన్ ఓటీటీ వేదికగా విడుదల చేయాలనుకున్నారు. కానీ, బలమైన కంటెంట్ కావడంతో థియేటర్‌కు తీసుకొస్తున్నారు. మార్చి 6న ఈ మూవీ విడుదల కానుంది.తెలుగు ప్రేక్షకులను అలరించడానికి మరో వినోదాత్మక కథ సిద్ధమైంది. శ్రీనాథ్ మాగంటి కథానాయకుడిగా బాల సతీశ్ దర్శకత్వంలో రూపొందుతున్న కామెడీ విలేజ్ డ్రామా 'మెన్షన్ హౌస్ మల్లేష్'. గ్రాయత్రి రమణ కథానాయిక. కనకమేడల ప్రొడక్షన్స్ పతాకంపై రాజేష్ నిర్మించారు. మార్చి 6న ఈమూవీ ప్రేక్షకుల ముందుకు రానుంది. కొత్తగా పెళ్లయిన మల్లేష్ అనే యువకుడికి శోభనం రోజు రాత్రి అతడి భార్య ఇచ్చిన షాక్ ఏంటి? దాని నుంచి అతడు ఎలా బయటపడ్డాడు?మల్లేష్‌కు ఊళ్లో ఉన్న పంచాయతీలు ఏంటి? అన్నది వినోదాత్మకంగా తీర్చిదిద్దినట్లు ప్రచార చిత్రాలు చూస్తే అర్థమవుతోంది. ప్రముఖ నటి వరలక్ష్మి శరత్‌కుమార్ నటిస్తూ, స్వీయ దర్శకత్వంలో తెరకెక్కించిన చిత్రం 'సరస్వతి' ఈటీవీ విన్ సమర్పిస్తోంది. ప్రియమణి, ప్రకాశ్‌రాజ్ తదితరులు కీలక పాత్రల్ని పోషించారు. హై కాన్సెప్ట్ థ్రిల్లర్‌గా రూపొందిన ఈ చిత్రం మార్చి 6న ప్రేక్షకుల ముందుకొస్తోంది. 'మహిళా ప్రధానమైన సినిమా అని సందేశం ఇచ్చినట్టుగా ఉండదు ఈ చిత్రం. థ్రిల్లింగ్‌గా సాగుతూ ప్రేక్షకులకు వినోదాన్ని పంచుతుంది' అని చిత్ర బృందం చెబుతోంది.








# లావణ్య త్రిపాఠి.. సతీలీలావతి విడుదల వాయిదా

మెగా కోడలు లావణ్య త్రిపాఠి ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న తాజా చిత్రం 'సతీ లీలావతి' విడుదల వాయిదా పడింది. మలయాళ నటుడు దేవ్ మోహన్ హీరోగా నటిస్తున్న ఈ చిత్రానికి తాతినేని సత్య దర్శకత్వం వహిస్తున్నారు. ఆనంది ఆర్ట్ క్రియేషన్స్ సమర్పణలో దుర్గాదేవి పిక్చర్స్ బ్యానర్‌పై నాగమోహన్ నిర్మిస్తున్న ఈ సినిమా ఇప్పటికే షూటింగ్ చివరి దశకు చేరుకుంది. నరేష్, వీటీవీ గణెళిష్, సప్తగిరి, మొట్టా రాజేంద్రన్, జాఫర్ సాదిక్, జోషి తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రాన్ని వేసవి కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ ఎ÷-లాన్ చేశారు. మొదటగా మార్చి 6న విడుదల చేయాలని నిర్ణయించారు. అయితే విడుదలకు సమీపిస్తున్న వేళ అనూహ్య పరిణామాలు చోటుచేసు కోవడంతో రిలీజ్‌ను వాయిదా వేయాల్సి వచ్చిందని చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది.దుర్గాదేవి పిక్చర్స్ విడుదల చేసిన ప్రకటనలో, 'లావణ్య త్రిపాఠి, దేవ్ మోహన్ ప్రధాన పాత్రల్లో రూపొందిన 'సతీ లీలావతి' చిత్రాన్ని మార్చి 6న విడుదల చేయాలని భావించాం. అయితే కొన్ని సాంకేతిక కారణాల వల్ల నిర్ణయించిన తేదీన విడుదల సాధ్యంకాలేదు. కొత్త విడుదల తేదీని త్వరలో ప్రకటిస్తాం. ఎలాంటి రాజీ లేకుండా, ప్రేక్షకుల అంచనాలకు అనుగుణంగా చిత్రాన్ని సిద్ధం చేస్తున్నాం' అని పేర్కొన్నారు. కుటుంబ ప్రేక్షకులను దృష్టిలో పెట్టుకుని కథను మలిచినట్లు చిత్ర వర్గాలు చెబుతున్నాయి. గతంలో 'భీమిలి కబడ్డీ జట్టు', 'శివ మనసులో శ్రుతి', 'శంకర' వంటి చిత్రాలతో ఆకట్టుకున్న దర్శకుడు తాతినేని సత్య ఈసారి పూర్తి స్థాయి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌ను అందించనున్నారని తెలుస్తోంది.



# నేడు విరోష్ దంపతుల రిసిప్షన్ ఆహ్వానం ఉన్నవారికే ఎంట్రీ

టాలీవుడ్ స్టార్ కపుల్ విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న (వీరోష్) పెళ్లి వేడుకలు ఘనంగా ముగుస్తున్నాయి. ఉదయ్‌పూర్‌లో ఫిబ్రవరి 26న వీరి వివాహం అత్యంత ప్రైవేట్‌గా జరిగిన విషయం తెలిసిందే. మార్చి 2న సొంతూళ్లో ఘనంగా సత్యనారాయణ స్వామి వత్రం సాగింది. ఇక మార్చి 4 బుధవారం హైదరాబాద్‌లో వీరి గ్రాండ్ వెడ్డింగ్ రిసెప్షన్ జరగనుంది. ఈ వేడుకకు సంబంధించి 'టీమ్ విరోష్' తాజాగా కీలక ప్రకటన విడుదల చేసినట్లు తెలుస్తుంది. ఈ రిసెప్షన్‌కు ఆహ్వానించిన అతిథులకు మాత్రమే అనుమతి ఉండబోతున్నట్లు సమాచారం. ప్రతి అతిథికి ఒక ప్రత్యేకమైన ఒకసారి మాత్రమే ఉపయోగించగల క్యూఆర్ కోడ్‌ను పంపినట్లు సమాచారం. ఎంట్రీ వద్ద దీనిని స్కాన్ చేసిన తర్వాతే లోపలికి అనుమతించబోతున్నారు. అలాగే ఆహ్వాన పత్రిక మరియు క్యూఆర్ కోడ్ లేని అభిమానులు, ఇతరులు ఎవరూ వేదిక వద్దకు రావద్దని టీమ్ విరోష్ విజ్ఞప్తి చేసినట్లు సమాచారం. మరోవైపు ఈ వేడుక జరిగే ప్రాంతం మొత్తం పోలీసుల పర్యవేక్షణలో ఉంటుందని, భద్రతా కారణాల దృష్ట్యా ఎవరినీ అనుమతించ బోమని స్పష్టం చేశారు. అభిమానుల తాకిడి ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున, శాంతిభద్రతల దృష్ట్యా ఈ కఠిన నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S)
Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) RNI NO. APTEL/2006/18964, : .